


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 సంచిక : 210 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 6 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :210 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 6 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur




# ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు

## ఎన్టీఆర్ జిల్లాలో చంద్రబాబు పర్యటన

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమానికి హాజరు

## అనంతరం మార్గదర్శి-బంగారు కుటుంబం కార్యక్రమంలో పాల్గొన్న వైనం







పెన్ పవర్ డెస్క్: జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు. అక్కడ నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. "రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటుంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చాం"

"గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చుకున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా,

వివరాలు 2లో..



# పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు



- షెడ్యూల్ ప్రకారం సాయంత్రం 5 గంటలకు భద్రాచలం చేరుకోవాల్సిన పవన్
- సీతారాముల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలను సమర్పించాల్సిన డిప్యూటీ సీఎం
- పర్యటన రద్దు చేసుకున్నట్టు తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీకి సమాచారం

వివరాలు 2లో..

# జగన్-షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉంది

- జగన్ పై షర్మిల అనవసర ఆరోపణలు చేస్తున్నారన్న వేంపల్లి
- షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల ఆధీనంలో ఉన్నాయని వ్యాఖ్య
- డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా షర్మిలను చంద్రబాబు తెరపైకి తెచ్చారని విమర్శ

వివరాలు 2లో..



# టీటీడీ చైర్మన్ కు బండి సంజయ్ లేఖ

- కరీంనగర్ లో టీటీడీ ఆలయ నిర్మాణానికి 2023లో అనుమతి లభించిందన్న సంజయ్
- 10 ఎకరాల భూమిలో భూమిపూజ కూడా జరిగిందని వెల్లడి
- ఆలయ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగేలా చర్యలు తీసుకోవాలని విన్నపం



పెన్ పవర్ డెస్క్:టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లేఖ రాశారు. ధూప, దీప, నైవేద్యాలకు నోచుకోని అనేక దేశాలయాను

వివరాలు 2లో..

# RSS నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవులే

## రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ రాజకీయాల్లో హాట్ టాపిక్?గా మారింది. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఈ బిల్లును పలువురు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ బిల్లు ముస్లింల హక్కులను కాలరాస్తోందని.. రాజ్యాంగానికి విరుద్ధమని ప్రతిపక్షాలు ముక్త కంఠంతో విమర్శిస్తున్నాయి. ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, మహ్మద్ జావేద్ మరో అడుగు ముందుకేసి

వివరాలు 2లో..

# ఇది కాలం తెచ్చిన కరవు కాదు

- యాదాద్రి జిల్లాలో ఎండిన పంట పొలాలను పరిశీలించిన కవిత
- చేతికొచ్చే దశలో పంటలు ఎండిపోయాయని ఆవేదన
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రైతులను వేధిస్తున్న అసమర్థ ప్రభుత్వం అని విమ ర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎండిన పంట పొలాలను కవిత పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. తన పర్యటనపై ఎక్స్ వేదికగా కవిత స్పందిస్తూ... ఇది కాలం తెచ్చిన కరవు కాదని... కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరవు అని మండిపడ్డారు. వలిగొండ

వివరాలు 2లో..

# పిఠాపురం నియోజకవర్గంలో రెండో రోజు నాగబాబు పర్యటన...

## టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య తోపులాట

- పిఠాపురం నియోజకవర్గంలో నాగబాబు పర్యటన
- నాగబాబు పర్యటన సందర్భంగా టీడీపీ, జనసేన పోటాపోటీ నినాదాలు
- వర్మను ఆహ్వానించలేదని టీడీపీ శ్రేణుల అసంతృప్తి



వివరాలు 2లో..

# విశాఖలో రామానాయుడు స్టూడియోకు నోటీసులు

- వైజాగ్‌లోని రామానాయుడు స్టూడియోకు నోటీసులు జారీ చేసిన కలెక్టర్ హరీన్‌ధీర
- 2 వారాల సమయం ఇచ్చి, స్టూడియో యాజమాన్యం వివరణ తర్వాత తదుపరి చర్యలు
- గతంలో స్టూడియో నిర్మాణం కోసం 34 ఎకరాలకు పైగా భూమి కేటాయింపు
- అందులో హౌసింగ్ లేఅవుట్ చేయాలని స్టూడియో యాజమాన్యం ప్రతిపాదన
- ఇది నిబంధనలకు విరుద్ధమని, అందుకే నోటీసులు ఇస్తున్నట్లు కలెక్టర్ వెల్లడి

పెన్ పవర్ డెస్క్:వైజాగ్‌లోని రామానాయుడు స్టూడియోకు నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ హరీన్‌ధీర తెలిపారు. రెండు వారాల సమయం ఇచ్చి, వారి వివరణ తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో చిత్ర పరిశ్రమ, స్టూడియో నిర్మాణం కోసం 34 ఎకరాలకు పైగా

వివరాలు 2లో..




# బుల్లెట్లు పేల్చే టైమ్ క్లోజ్.. ఇక ఆయుధాలు వదలండి

## మావోయిస్టులకు అమిత్ షా కీలక పిలుపు



- బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్న అమిత్ షా
- 2026 మార్చి నాటికి నక్సల్స్ సమస్య అంతమవుతుందన్న అమిత్ షా
- ఆయుధాలు పట్టుకొని గిరిజనుల అభివృద్ధిని ఆపలేరన్న కేంద్ర మంత్రి

పెన్ పవర్ డెస్క్: భద్రతా దళాల చేతిలో వరుస ఎదురుదెబ్బలు తింటోన్న మావోయిస్టులకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కీలక పిలుపునిచ్చారు. మావోయిస్టు సోదరులు ఇక ఆయుధాలు వదిలి.. జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. శనివారం (ఏప్రిల్ 5) ఛత్తీస్ గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో అమిత్ షా పర్యటించారు. ఈ సందర్భంగా దంతేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భద్రతా దళాల ఉన్నతాధికారులతో అమిత్ షా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

వివరాలు 2లో..

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం 'మిత్ర విభూషణ'

- ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం
- మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం 'శ్రీలంక మిత్ర విభూషణ'
- ప్రధాని మోదీకి అందజేసిన అధ్యక్షుడు అనుర కుమార
- మూడు రోజుల పర్యటన కోసం శ్రీలంక వెళ్లిన ప్రధాని మోదీ

పెన్ పవర్ డెస్క్: ప్రధాని మోదీకి శ్రీలకంలో అరుదైన గౌరవం దక్కింది. శ్రీలంక అత్యున్నత పురస్కారం 'మిత్ర విభూషణ'తో అక్కడి ప్రభుత్వం సత్కరించింది.ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసినందుకు ప్రధాని మోదీకి ఈ అత్యున్నత పౌర పురస్కారం లభించింది.శ్రీలంక అత్యున్నత పౌర పురస్కారం మిత్ర విభూషణ పతకాన్ని అందుకున్న తర్వాత ప్రధాని మోదీ ఈ గౌరవాన్ని 140 కోట్ల మంది భారతీయులకు అంకితం చేశారు. ఈ సత్కారానికి శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకేకు ప్రజలకు ఆయన థ్యాంక్స్ చెప్పారు. థాయిలాండ్ పర్యటన అనంతరం శ్రీలంకలో పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ. ఇరుదేశాల మధ్య స్నేహం, సరస్పర సహకారం గురించి శ్రీలంక కొత్త అధ్యక్షుడు అనుర కుమార

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# నక్సల్స్ శాంతి మంత్రం

ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో కొనసాగుతున్న గాలింపు చర్యలతో శాంతి చర్చలకు తాము సిద్ధమేనని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) ప్రకటించింది. గతంలో కూడా దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నక్సల్స్‌ను శాంతి చర్చలకు ఆహ్వానించడం ముఖాముఖి చర్చలు జరగడం తెలిసిందే. కానీ అవి చివరకు ఫలించలేదు. ఇప్పుడు మావోయిస్టుల్లో కూడా ఎన్నడూ లేని విధంగా నిస్పృహ ఆవరించినట్టు చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఇటీవల ఎన్‌కౌంటర్‌లో బయటపడిన ఒక లేఖ బట్టి తెలుస్తోంది. నక్సలైట్లకు సురక్షిత ప్రాంతమంటూ లేకుండా పోయిందని ఆ లేఖ వెల్లడించింది. అయితే ఇప్పుడు శాంతి చర్చలు జరిపేందుకు అనువైన వాతావరణం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) డిమాండ్ చేసింది. ఆ పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో తాజాగా విడుదల చేసిన లేఖ వెలుగులోకి వచ్చింది. అయితే మావోలు కొన్ని షరతులు విధించారు. చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర (గడ్చిరోలి), ఒడిశా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆపరేషన్ కగార్‌ను ఆపేయాలని డిమాండ్ చేశారు. విప్లవ ప్రభావిత ప్రాంతాల్లో సాయుధ బలగాలతో కొత్త క్యాంపులు ఏర్పాటు చేయొద్దన్నారు. ఈ షరతులకు ఒప్పుకుంటే తక్షణమే కాల్పుల విరమణకు సిద్ధమని ప్రకటించారు. ఆపరేషన్ కగార్ పేరుతో సాధారణ ఆదివాసీ ప్రజానీకంతోపాటు అగ్రనేతల వరకు 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, అనేక మందిని చిత్రహింసలకు గురిచేసి చంపేస్తున్నారని, అందుకే ఈ యుద్ధాన్ని జినోసైడ్ (నరసంహారం)గా పేర్కొంటున్నట్టు వెల్లడించింది. ఈ లేఖకు చత్తీస్‌గఢ్ సిఎం విజయశర్మ స్పందించారు. మొదట ఈ లేఖ సాధికారత ఎంతవరకు ఉందో పరిశీలిస్తామని పేర్కొన్నారు. గతంలో కూడా కొన్ని సందర్భాల్లో శాంతి చర్చలకు మావోయిస్టులు పిలుపునిచ్చారన్నారు. అయితే ఇప్పుడు శాంతి చర్చలకు మావోయిస్టులు విధించిన డిమాండ్లను పరిగణనలోకి తీసుకునేది లేదన్నారు. గతంలో ప్రభుత్వం శాంతిచర్చల కోసం కమిటీలను ఏర్పాటు చేసిందని, ఇప్పుడు మావోయిస్టులే శాంతి చర్చలకు సిద్ధం అవుతుంటే వారు ఒక కమిటీ లేదా ఒక ప్రతినిధిని నియమించాలని ముఖ్యమంత్రి విజయశర్మ సూచించారు. 2026 మార్చి 31 లోగా చత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లు అన్నవారెవరూ లేకుండా నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. భద్రతా దళాలు నిత్యం దండకారణ్యాన్ని జల్లెడపడుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం కల్పిస్తూ మరోవైపు నక్సల్ గాలింపు ముమ్మరం చేసింది. ఈ ద్విముఖ వ్యూహం బాగానే పని చేసిందని చెప్పవచ్చు. ఇదంతా ఒక్క రోజులోనే జరిగిందనడం పొరపాటు. నిఘా వర్గాలను బలోపేతం చేశారు. భద్రతా దళాల సాయంతో మావోల పట్టున్న ప్రాంతాలను నిర్వీర్యం చేయగలిగారు. అత్యాధునిక డ్రోన్లు, నిఘా పరికరాలు, కృత్రిమ మేథ, ఉపగ్రహ ఛాయాచిత్రాల వంటి సాయంతో నక్సల్ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయగలుగుతున్నారు. అలాగే నక్సల్స్ ఆర్థిక మూలాలపై కూడా దాడులు జరుగుతున్నాయి. ఎన్ఐఎ, ఇడి వంటి కేంద్ర సంస్థలు కొన్ని కోట్ల రూపాయల నిధులను స్వాధీనం చేసుకుంటున్నాయి. నక్సల్స్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న వారిని కూడా కట్టడి చేయగలిగారు. ఇవన్నీ ఒకవైపు సాగిస్తూనే నక్సల్ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు బాగా విస్తరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2014 నుంచి 2024 మధ్య కాలంలో ఆయా ప్రాంతాల్లో దాదాపు 11,503 కిలోమీటర్ల జాతీయ రహదారులు, 20 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులు ఏర్పాటయ్యాయి. దీనివల్ల అక్కడి ప్రజల జీవన విధానాల్లో, ఆర్థిక పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి. వెయ్యికి పైగా బ్యాంకు శాఖలు, 937 ఎటిఎంల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరం అయ్యాయి. 2004-2014 మధ్యకాలంతో పోలిస్తే ఇప్పుడు హింసాత్మక సంఘటనలు సగానికి సగం తగ్గాయి. ఏడాది కాలంలోనే చత్తీస్‌గఢ్ ప్రాంతంలో 380 మంది నక్సల్స్ ప్రాణాలు కోల్పోయారు. 1194 మంది అరెస్టు కాగా, 1045 మంది లొంగిపోయారు. వాస్తవంగా చెప్పాలంటే నక్సలిజ ప్రభావం చాలా వరకు తగ్గిందనే చెప్పవచ్చు. ఒకప్పుడు మావోయిజానికి ఆదివాసీ యువకులు విపరీతంగా ఆకర్షితులయ్యేవారు. కానీ అప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవు. భూస్వాములకు వ్యతిరేకంగా వర్గపోరాటం సాగించడమే లక్ష్యంగా నక్సల్స్ సాగుతున్నప్పటికీ చత్తీస్‌గఢ్‌లో ధనిక రైతులే తప్ప భూస్వాములు ఎవరూ లేరు. ఇప్పుడు అటవీ భూముల్లోని ఖనిజాల కోసం ఆరాటం పడుతున్న కార్పొరేట్ సంస్థల పైనే ఆదివాసీలు వర్గ పోరాటం చేయాలి. లేదా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ యంత్రాంగంపై పోరాటం చేయాలి. కానీ ఆర్థిక బలోపేతమే ముఖ్యమనుకుంటున్న ప్రజల ఆలోచనలు ఈ పోరాటాలకు కలిసిరావడం లేదు. మావోయిస్టులతో ప్రభుత్వ చర్చల విషయం ఎన్నోసార్లు వినిపించినా, అది పెద్ద స్థాయిలో కార్యరూపం దాల్చింది మాత్రం 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో. వైఎస్ రాజశేఖర రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం - మావోయిస్టుల మధ్య శాంతి చర్చలు జరిగాయి. 2004 అక్టోబర్ 15 నుంచి 18 వరకు చర్చలు జరిగాయి. ఈ చర్చలకు ముందే, పీపుల్స్ వార్ గ్రూపు మిగిలిన సంస్థలతో కలసి భారత కమ్యూనిస్టు పార్టీ ? మావోయిస్టుగా అవతరించింది. నల్లమల అటవీ ప్రాంతం నుంచి బయటి ప్రపంచంలోకి వచ్చిన మావోయిస్టులు, హైదరాబాద్‌లోని మంజీరా ప్రభుత్వ గెస్ట్ హౌస్‌లో బస చేశారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ భవనంలో చర్చలు జరిగాయి. ప్రభుత్వంతో పాటు విరసం నాయకులు వరవరరావు, కళ్యాణ రావు వంటి వారు ఈ చర్చలు కార్యరూపం దాల్చడానికి కృషి చేశారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ వంటి వారు మధ్యవర్తిత్వంలో కీలకంగా వ్యవహరించారు. మావోయిస్టు పార్టీ తరపున రామకృష్ణ, సుధాకర్, గణేశ్, జనశక్తి నుంచి అమర్, రియాజ్ వంటి వారు ఈ చర్చల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం తరపున అప్పటి హోం మంత్రి జానా రెడ్డి సహా 8 మంది బృందం చర్చల్లో పాల్గొంది. భూమి లేని వారికి భూమి పంపిణీపై ప్రధానంగా అప్పటి చర్చలు సాగాయి. చర్చలు సానుకూలంగా జరిగాయని, మళ్లీ చర్చలు జరుపుతామని మొదట్లో ప్రకటించినా, మొత్తంగా ఆ చర్చలు సఫలం కాలేదు. 2005 జనవరి 17న తాము చర్చల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది మావోయిస్టు పార్టీ. 2004 ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ హయాంలో మావోయిస్టుల ఏరివేతను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎలా చురుగ్గా చేపట్టిందో, ఈ చర్చల విఫలం తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలానే మావోయిస్టుల ఏరివేతను కొనసాగించింది తరువాత కూడా ఈ చర్చల అంశం చర్చకు వస్తూనే ఉంది. అనేకసార్లు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి, మావోయిస్టుల నుంచి కూడా శాంతి చర్చలకు సిద్ధమే అనే ప్రకటనలు ఇవ్వడం, దానికి మావోయిస్టులు షరతులు పెట్టడం సాధారణం అయింది. కొన్నిసార్లు ప్రభుత్వం తరపున వచ్చిన ప్రకటనలు మోసపూరితమైనవిగా మావోయిస్టులు ప్రకటించిన సందర్భాలున్నాయి. కానీ, ఏదీ పక్కాగా ముందుకు వెళ్లలేదు. లేఖలకే పరిమితమైంది. ఇప్పుడు తాజాగా ఈ చర్చల అంశం మరోసారి ముందుకొచ్చింది. నిషేధిత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టులు)తో చర్చలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఛత్తీస్‌గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ తెలిపారు. అయితే మావోయిస్టుల లేఖ ప్రామాణికతను ఇంకా ధృవీకరించాల్సి ఉందని మీడియాకు చెప్పినట్టు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం పేర్కొంది.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క బుల్లెట్ కూడా పేల్చాలని అనుకోవడం లేదని, అందుకే పునరావాస విధానాన్ని మళ్లీ తీసుకొచ్చామని మరోసారి చెప్పదలుచుకున్నాను. చాలా మంది (నక్సల్స్) లొంగిపోయారని, వారి జీవితాలను సుస్థిరంగా ఉంచే ప్రయత్నంతో పునరావాసం కల్పిస్తున్నారని చెప్పారు. పోలీసు శిబిరాల ఏర్పాటును ఆపాలని మావోయిస్టులు కోరుతున్నారు. ప్రభుత్వం పోలీసు శిబిరాలు ఏర్పాటు చేయడం ఆపేస్తే యుద్ధాన్ని విరమిస్తామని మావోయిస్టులు చెబుతున్నారు. మీరు విరామం ఇవ్వాలనుకుంటున్న ఈ యుద్ధం లాంటి పరిస్థితి ఏమిటి? యుద్ధ వాతావరణం లేదు... మీరు (మావోయిస్టు) నిజంగా చర్చ కోరితే మేం సిద్ధంగా ఉన్నాం. చర్చల కోసం మీరు ఒక వ్యక్తిని లేదా కమిటీని పంపవచ్చు లేదా మీకు నచ్చిన ఛానల్‌ను ఎంచుకోవచ్చు" అని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలపైనే దృష్టి పెడుతున్నారు. ఎన్నికల్లో పాల్గొంటున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలవడం దీనికి ఉదాహరణ. అలాగే నక్సల్స్ పేరుతో దొరికినవారందరినీ పిట్టల్లా కాల్చి చంపినంత మాత్రాన విప్లవ ఉద్యమాలు ఆగిపోవు, అన్యాయాలు, అక్రమాలు ఎక్కడ జరిగినా ఎదిరించడానికి పోరాటాలు సాగుతూనే ఉంటాయి. బాధితులు, దీనులు, అణగారిన ప్రజలు తమ తరపున పోరాడే వారికి ఆశ్రయం కల్పిస్తూనే ఉంటారు. విప్లవ భావజాలంతో మళ్లీ మళ్లీ చైతన్యవంతులవుతూనే ఉంటారు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ప్రభుత్వం పరిశీలిస్తేనే శాంతికి మార్గం ఏర్పడుతుంది

# ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు

- మొదటి పేజీ తరువాయి

15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికార్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు 2 కిలోవాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కోసం రూ.15 కోట్లు ఇస్తాం. రైతు సంఘాల ద్వారా పంటలు పండించే బాధ్యత తీసుకుంటాం. ఏటూరు-మొగులూరు కాజ్‌వే నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు చేస్తాం. సుబాబుల్ రైతులకు న్యాయం చేస్తాం. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన వారందర్నీ గౌరవించి ముందుకు తీసుకొస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నాం. రైల్వే జోన్‌ను సాధించాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా పాలన సాగిస్తున్నాం. పీ-4 ద్వారా మరిన్ని కార్యక్రమాలు సాధిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

### కొందరు గుర్తింపు, గౌరవం కావాలనుకుంటారు... కానీ!: సీఎం చంద్రబాబు

సమాజానికి ఏదైనా మంచి చేసినప్పుడు తృప్తి కలుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుర్తింపు, గౌరవం కావాలని కొందరు అనుకుంటుంటారు... డబ్బుతో ఎప్పుడూ గౌరవం రాదు... సమాజానికి మంచిపని చేస్తేనే గౌరవం, గుర్తింపు లభిస్తుంది... అని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం ముప్పాళ్లలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం ముగిసిన అనంతరం చంద్రబాబు మార్గదర్శి-బంగారు కుటుంబం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ గ్రామంలో 41 పేద కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రజా వేదిక సభలో బంగారు కుటుంబ సభ్యుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్గదర్శి గోగినేని రవిచంద్రను సన్మానించారు. అనంతరం సీఎం మాట్లాడారు.

### ప్రపంచంలోనే అద్భుత కార్యక్రమం పీ4

'మార్గదర్శి-బంగారు కటుంబం' ఒక చరిత్రాత్మక కార్యక్రమం. ఇటువంటిది ప్రపంచంలో ఎక్కడా లేదు. ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతో పాటు ఆర్థిక సంస్కరణలు కూడా తీసుకొచ్చాయి. పేదరికం వెంట తెచ్చుకుంటే వచ్చేది కాదు. కొందరు తరతరాలు పేదరికంలోనే ఉంటూ ఇబ్బందులు పడుతున్నారు. పీ4 ద్వారా పేదలకు సహకారం అందుతుంది.

భారతరాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్‌కు ఆ రోజుల్లో బరోడా మహారాజు ఆర్థిక సహకారం అందించారు. లండన్ వెళ్లి చదువుకోవడానికి చేయూతనిచ్చారు. దేశం మెచ్చుకునే మేధావిగా అంబేద్కర్ తయారయ్యారు. అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తి వెనక కూడా అయ్యంగార్ ఉన్నారు. కలాంను అయ్యంగార్ శిష్యుడిగా దగ్గరకు తీసుకుని గణితం, సైన్స్ నేర్పించి శాస్త్రవేత్త అవ్వడానికి సాయపడ్డారు. వివేకానందను రామకృష్ణ పరమహంస తీర్చిదిద్దారు... అని సీఎం వివరించారు.

### పేద పిల్లలు పైకి ఎదగాలి

స్వాతంత్ర్య సమరయోధులు గాంధీ అయినా, ఎన్టీఆర్, మోదీ, నేను చిన్న కుటుంబాల్లోనే పుట్టాం. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని అంచలంచెలుగా ఎదిగాం. మీ పిల్లలు కూడా ఇదే విధంగా పైకి రావాలి. అందుకే ఈ పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పేద కుటుంబాలను పేదరికం నుంచి పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ పీ4 తెచ్చాం. ఈ గ్రామంలో గుర్తించిన 41 బంగారు కుటుంబాలతో పాటు ఎవరైనా బంగారు కటుంబంలో చేరే వారికి అవకాశం కల్పిస్తాం. బాగా చేసిన మార్గాదర్శులను గౌరవించి, సన్మానిస్తాం... అని సీఎం చంద్రబాబు అన్నారు.

### మార్గదర్శులు మాట్లాడుతూ...

**తోటకూరి శ్రీనివాసరావు, గ్రీన్ వే గ్రూప్ ఆఫ్ కంపెనీ**

పరిటాలలో మేము బ్రిక్స్ ఫ్యాక్టరీ పెట్టాం. జన్మభూమి కార్యక్రమం రూపంలో పీ4 వచ్చింది. మేం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకున్నాం. ప్రతిరోజూ ఇద్దరు ముగ్గురితో మాట్లాడి నాలుగైదు కటుంబాలు దత్తత తీసుకునేలా చేస్తాం. మాకు దాదాపు 500 కన్సల్టెన్సీలతో సంబంధాలు ఉన్నాయి. డిజిటల్ మార్కెట్‌లో ఈ పీ4 ప్రమోట్ చేస్తాం. ఒక 1000 కుటుంబాలు బంగారు కుటుంబంలో ఎంపికయ్యేందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తాను.

**జయేష్ కుమార్ షా, ట్విల్స్ క్లాతింగ్ ఇండియా డైరెక్టర్**

మేం ఈ నేలపై పుట్టి పెరిగాం. మాకు ఈ జన్మభూమి చాలా ఇచ్చింది. వచ్చిన అవకాశాలతో వ్యాపారం చేసి పైకి ఎదిగాం. మాకు ఎంతో ఇచ్చిన ఈ సమాజానికి తిరిగి ఇచ్చే బాధ్యత ఉంది. ఈ పీ4 గురించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ చెప్పినప్పుడు చాలా సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చింది. నాకు ఏ బాధ్యత అప్పగించినా తప్పకుండా ముందుకు తీసుకెళ్తాను.

**మధుసూధన్ రావు, కేసీపీ ఇండియా షుగర్ ఫ్యాక్టరీ ప్రతినిధి**

ఈ పీ4 వినూత్న కార్యక్రమం. దేశంలోనే ఇది మొట్టమొదటి కార్యక్రమం. పేదరిక నిర్మూలన కోసం మీరు వేసిన అడుగులో మేం అడుగుల వేస్తాం. ముక్త్యాల గ్రామాన్ని మేం దత్తత తీసుకున్నాం. గ్రామంలో 800 మందికి హెల్త్ కార్డులు అందించాం. ముప్పాలలో వేల్పుల మణెమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకుంటాం. ఆ కుటుంబంలోని విద్యార్థులకు విద్యకు అవసరమైన సాయాన్ని అందిస్తాం.

**వల్లభనేని రామకృష్ణ, అంబా కోచ్ బిల్డర్స్**

మీ స్ఫూర్తితో మేం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుంటాం. విద్య, వైద్యానికి సంబంధి కుటుంబ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం.

# RSS నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవులే

- మొదటి పేజీ తరువాయి

వక్ఫ్ సవరణ బిల్లుపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇలా వక్ఫ్ సవరణ బిల్లు అంశం వాడీవేడీగా ఉన్న క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు."భారత దేశంలో అతిపెద్ద భూస్వాములు కాథలిక్ సంస్థలే.. దాదాపు 7 కోట్ల హెక్టార్ల భూమిని ఆ సంస్థలు కలిగి ఉన్నాయి. క్యాథలిక్ సంస్థలు అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయి' అని ఆర్ఎస్ఎస్?కు సంబంధించిన ఆర్గనైజర్ వెబ్?సైట్ కథనం ప్రచురించింది. ఈ కథనాన్ని లక్ష్యంగా చేసుకుని బీజేపీ దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్?పై రాహుల్ గాంధీ విమర్శలు ఎక్కుపెట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా ముస్లింలపై దాడి చేశారు.. ఇక ఆర్ఆర్ఎస్ నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవ సమాజమే కావచ్చని రాహుల్ గాంధీ ఆరోపించారు. "వక్ఫ్ బిల్లు ముస్లింలపై దాడి చేస్తుందని చెప్పా. ఇప్పుడు ఆర్ఎస్ఎస్ మరో వర్గాన్ని (క్రైస్తవ) లక్ష్యంగా చేసుకుంది. దానికి ఆర్గనైజర్ కథనమే ఒక ఉదాహరణ. ఆర్ఎస్ఎస్ క్రైస్తవుల వైపు దృష్టి సారించడానికి

ఎక్కువ సమయం పట్టలేదు. అటువంటి దాడుల నుండి మన ప్రజలను రక్షించే ఏకైక అస్త్రం రాజ్యాంగం. -దానిని రక్షించడం మన సమిష్టి విధి" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేష్ చెన్నితల కూడా ఆర్గనైజర్ కథనంపై స్పందించాడు. ఈ కథనాన్ని "దుర్భరమైనది" ఆయన అభివర్ణించాడు. బీజేపీ నెక్స్ట్ టార్గెట్ కాథలిక్ సంస్థల యాజమాన్యంలోని ఆస్తులను నియంత్రించడమేనని ఆరోపించారు. బీజేపీ నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవులేనని వక్ఫ్ బిల్లు ఆమోదం సమయంలోనే కాంగ్రెస్ నేతలు, రాహుల్ గాంధీ చెప్పారని గుర్తు చేశారు.

# టీటీడీ చైర్మన్ కు బండి సంజయ్ లేఖ

- మొదటి పేజీ తరువాయి

టీటీడీ ఆదుకోవడం గొప్ప విషయమని లేఖలో ఆయన ప్రశంసించారు. దేశ వ్యాప్తంగా ధర్మ ప్రచారం చేయడంతో పాటు, హిందూ దేవాలయాల నిర్మాణానికి టీటీడీ ఎంతో కృషి చేస్తోందని కితాబునిచ్చారు. 2023లో కరీంనగర్ లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని, అదే ఏడాది మే 31న 10 ఎకరాల భూమిలో భూమిపూజ కూడా జరిగిందని బండి సంజయ్ తెలిపారు. అయితే, ఆ తర్వాత ఆలయం నిర్మాణం దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని చెప్పారు. టీటీడీ నిర్మించే ఆలయం కోసం కరీంనగర్ తో పాటు చుట్టుపక్కల జిల్లాల భక్తులు కూడా ఎదురు చూస్తున్నారని.... ఆలయ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# విశాఖలో రామానాయుడు స్టూడియోకు నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

భూమి కేటాయించామని, 15.17 ఎకరాలు హౌసింగ్ లేఅవుట్ కోసం మార్పు చేయాలని వారు ప్రతిపాదించారని తెలిపారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, అందుకే నోటీసులు ఇస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కాగా, రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. నివాస స్థలాలుగా మార్పు చేయాలని తలపెట్టిన 15.17 ఎకరాల భూ కేటాయింపు రద్దు చేయాలని నిర్ణయించింది. నిర్దేశించిన ప్రయోజనం కోసం కేటాయించిన భూమిని అప్రయోజనం కోసం వినియోగిస్తే రద్దు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం... రెవెన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. సిసోడియా ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తాజాగా నోటీసులు జారీ చేశారు.

# బుల్లెట్లు పేల్చే టైమ్ క్లోజ్.. ఇక ఆయుధాలు వదలండి

- మొదటి పేజీ తరువాయి

శాంతి సుస్థిరమైన భారత్ మోడీ సర్కార్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో బుల్లెట్లు పేల్చే టైం అయిపోయిం దని.. మావోయిస్టు సోదరులు ఇక ఆయుధాలు వదిలాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నక్సలైట్ రహిత గ్రామాల అభివృద్ధి కోసం కోటి రూపాయల నిధి కేటాయిస్తామని తెలిపారు. బస్తర్‌లో నక్సలిజం అంతమయ్యే దశలో ఉందని.. 2026 మార్చి నాటికి భారత దేశంలో నక్సలిజాన్ని అంతమొందిస్తామని పునరుద్ఘాటించారు.

"గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారు. 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ జన జీవన స్రవంతిలో కలిశారు. లొంగిపోయే మావోయిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని నేను మీకు హామీ ఇస్తున్నా. కానీ ఆయుధాలు మోసే మావోయిస్టులను భద్రతా దళాలు తగిన రీతిలో ఎదుర్కొంటాయి. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదు. భవిష్యత్తుకు చిహ్నం" అని హాట్ కామెంట్స్ చేశారు అమిత్ షా. కాగా, 2026 మార్చి నాటికి భారత్?ను నక్సల్ రహిత దేశంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్న విషయం తెలిసిందే.

ఇందులో భాగంగా ఆపరేషన్ కగార్ చేపట్టిన భద్రతా దళాలు మావోయిస్టుల కంచుకోట దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలోనే భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరుగుతోన్న ఎదురు కాల్పుల్లో నక్సలైట్లకు భారీ ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. గడిచిన మూడు నెలల్లోనే దాదాపు 300 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇందులో మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, ఇతర కీలక నేతలు ఉండటం గమనార్హం. చలపతి, సుధాకర్, రేణుక వంటి అగ్ర నాయకుల మరణంతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురు దెబ్బలు తగులుతున్నాయి.

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం 'మిత్ర విభూషణ'

- మొదటి పేజీ తరువాయి

దిసానాయకేతో చర్చించారు. రెండు దేశాల మత్స్యకారుల సమస్యలు, పరిష్కారం, ఖైదీలుగా ఉన్న మత్స్యకారుల విడుదల చేయాలని వారి పడవలను అప్పగించాలని ఇరు దేశాల మధ్య ఒప్పందంపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు గుజరాత్ లోని ఆరావళి పర్వతాల్లో లభించిన పురాతన సాంప్రదాయ వస్తువులను శ్రీలంకకు పంపిస్తున్నట్లు ప్రధానిమోదీ ప్రకటించారు.

# ఇది కాలం తెచ్చిన కరవు కాదు

- మొదటి పేజీ తరువాయి

మండలం టేకులసోమారంలో సాగునీరు అందక చేతికొచ్చే దశలో పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

దుఃఖంలో ఉన్న రైతులను చూస్తే గుండె తరుక్కుపోయిందని అన్నారు. నీటి నిర్వహణపై అవగాహన లేక పంట పొలాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెట్టిందని విమర్శించారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేంత వరకు వారి పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని చెప్పారు.

# పిఠాపురం నియోజకవర్గంలో రెండో రోజు నాగబాబు పర్యటన...

## టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య తోపులాట

**పెన్ పవర్ డెస్క్:**జనసేన ఎమ్మెల్సీ నాగబాబు పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన పర్యటన సందర్భంగా ఇబ్బందికర పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. ఈరోజు కుమారపురం గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు, విరవ గ్రామం నుంచి గోకివాడ బ్రిడ్జి వరకు నిర్మించిన తారు రోడ్డును నాగబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేశారు. జై వర్మ, జై టీడీపీ అని టీడీపీ కార్యకర్తలు... జై పవన్ కల్యాణ్, జై జనసేన అంటూ జనసేన కార్యకర్తలు జెండాలు ఊపుతూ నినాదాలు చేశారు. ఒకరినొకరు తోసుకునే పరిస్థితి అక్కడ ఏర్పడింది. ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్చార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని తెలుస్తోంది. నిన్న గొల్లప్రోలులో అన్న క్యాంటీన్ ఏర్పాటు సందర్భంగా కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇరువర్గాలు పోటాపోటీగా నినాదాలు చేశాయి. ఈ క్రమంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు భారీ బందోబస్తుతో నాగబాబు వచ్చారు. అయినప్పటికీ ఈరోజు కూడా నిన్నటి సీన్ రిపీట్ అయింది. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది.

# జగన్-షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉంది

**పెన్ పవర్ డెస్క్:**ఆస్తుల పంపకానికి సంబంధించి వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అనవసర ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీశ్ రెడ్డి విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే ఆమెను సీఎం చంద్రబాబు తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల ఆధీనంలో ఉన్నాయని చెప్పారు. ఆ ఆస్తుల ఆస్తులు ఇవ్వలేదని షర్మిల అంటున్నారని సతీశ్ రెడ్డి విమర్శించారు. జగన్, షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉందని చెప్పారు. టీడీపీ గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోందని... ప్రజలను దాన్నుంచి డైవర్ట్ చేయడానికి షర్మిలను చంద్రబాబు తెరపైకి తెచ్చారని విమర్శించారు. చంద్రబాబుకు మేలు చేసేందుకే షర్మిల... జగన్ పై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.

# పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ డిప్యూటీ సీఎం వపన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దయింది. రేపు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణానికి పవన్ హాజరు కావాల్సి ఉంది. హైదరాబాద్ లోని నివాసం నుంచి రోడ్డు మార్గంలో సాయంత్రం 5 గంటలకు ఆయన భద్రాచలం చేరుకోవాల్సి ఉంది. రాత్రి భద్రాచలంలో బస చేసి, రేపు స్వామి వారి కళ్యాణానికి హాజరై ఏపీ ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలను సీతారాములకి సమర్పించాల్సి ఉంది. అయితే పవన్ పర్యటన రద్దు అయినట్టు తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీకి సమాచారం అందింది. తన పర్యటన వల్ల భక్తులకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో పవన్ తన పర్యటనను రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, ఈ నెల 11న ఒంటిమిట్టలో కోదండరాములవారి కళ్యాణోత్సవం జరగనుంది. ఏపీ ప్రభుత్వం తరపున స్వామివారికి ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు.

# ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

**కె గంగవరం పెన్ పవర్ ఏప్రిల్ 5:** కె. గంగవరం మండలం గంగవరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో భారతదేశపు మొట్టమొదటి ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు, సమాజంలో సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ మహనీయుని స్మరించుకోవడం అదృష్టమని అన్నారు. నేటి తరానికి ఆయన సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, దళిత సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ గారికి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అముజూరు, పాఠింగపల్లి, గ్రామంలో



బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.


పెన్ పవర్

ఉభయ గోదావరి

కాకినాడ । డా।। బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


# ప్రారంభమైన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి కళ్యాణ మహోత్సవములు









అత్యంత వైభవంగా స్వామివారి ఎనిమిది రోజుల కళ్యాణ మహోత్సవం

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 05 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి దేవాలయం , ఏకశిలా విగ్రహం,గర్భాలయం ప్రవేశ కలిగిన పురాతనమైన దేవాలయం ఈ గ్రామం గోదావరి నది ఉప నదులైన వశిష్ట, గౌతమీ నదుల మధ్య ఉంది. భక్తులను అబ్బురపరిచే స్వామివారి విగ్రహం

సాలగ్రామ శిలగా వెలసిన శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి విగ్రహం,ముందు శ్రీ మహావిష్ణువు రూపం, వెనక వైపు జగన్మోహిని అవతారంలో భక్తులను అబ్బురపరుస్తుంది.

శ్రీ జగన్మోహిని కేశవ స్వామివారి ఆలయ సన్నిధిలో ఆదివారం నుండి కళ్యాణ మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగుచున్నవని ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు తెలిపారు .

జగన్మోహిని కేశవ స్వామి విశిష్టత ఒకే శిలలో ఇలాంటి అపురూపమైన విగ్రహం దేశంలో మరెక్కడా లేదు. అంతేకాదు, పద్మినీజాతి మహిళకు సహజంగా ఉండే పుట్టుమచ్చ ఈ జగన్మోహిని శిల్పానికి వెనుక భాగంలో ఉండి, భక్తులకు చక్కగా కనబడడం ఈ శిల్పం ప్రత్యేకత

స్వామి వారి హరి పాదాలను కడిగే గంగ :

ఇక్కడి మరో విశేషమేమేటంటే స్వామి వారి మూలవిరాట్టు పాదాల నుంచి నిత్యం గంగ ఉద్భవిస్తుంది. స్వామివారి దర్శించుకున్న ఉద్యోగస్తులు ప్రమోషన్లు, బదిలీలు ఇచ్చే శ్రీ జగన్మోహిని కేశవ స్వామి!ఎన్నో రోజులుగా ఉద్యోగంలో ప్రమోషన్ కోసం ఎదురు చూసి విసిగిపోయి ఉన్నవారికి, కోరుకున్న చోటుకు ట్రాన్స్ఫర్ కావాలి అనుకునే వారికి శుభవార్త. శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయాన్ని ఒక్కసారి సందర్శించి మీ కోరిక తెలుపుకుంటే 45 రోజుల్లో తప్పకుండా మీకు ప్రమోషన్, ట్రాన్స్ఫర్ అయి తీరుతుంది.

11 శతాబ్దం నాటి చోళుల పరిపాలన కాలంలో నిర్మించిన ఆలయముగా చరిత్ర చెబుతుంది. క్షీరసాగరమధనం సమయంలో విష్ణుమూర్తి జగన్మోహిని అవతారంలో దేవతలకు రాక్షసులకు అమృతం పంచిపెట్టి రథం పై తిరిగి వస్తుండగా ఈ ప్రాంతానికి వచ్చేసరికి రథం శీల రాలి పడినది ఎందుకు ఇలా రాలి పడినదని వెనకకు తిరిగి చూడగా శివుడు మోహించి వెనుక వస్తున్నాడని గమనించి, నిజ స్వరూపాన్ని చూపిస్తే గాని ఆగేటట్లు గా లేదని గ్రహించి ముందు కేశవస్వామి పురుషరూపంలో వెనుక జగన్మోహినీ అవతారం స్త్రీ రూపంలో "శ్రీ జగన్మోహినీ కేశవస్వామి" గా అవతరించారు. ఇది అంతా విష్ణుమాయ అని శివుడు తెలుసుకుని సిగ్గుపడి ఎదురుగా శ్రీ ఉమా కమండలేశ్వరునిగా అవతరించినారు. శీల రాలి పడటంవలన ఈ గ్రామానికి ర్యాలి అని పేరు వచ్చినది. పూర్వం రత్నాపురం అని పిలిచేవారు. అలా ఈ గ్రామానికి ర్యాలి అని పేరు వచ్చింది.

భక్తుల కోరిన కోరికలు తీరాలంటే ఐదు బుధవారాలు ఐదు ప్రదక్షిణాలతో జగన్మోహిని కేశవ స్వామి వారిని దర్శించుకుంటే కోరులు కోరుకు తీరుతాయని ప్రగాఢ విశ్వాసం. ఏప్రిల్ 6 నుండి 13వరకు స్వామివారి కల్యాణ మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగుతుంది. ఆదివారం ఉదయం స్వామివారికి మేలుకొలుపు సేవతో ప్రారంభంతో గరుడ వాహన సేవ, కళ్యాణ మహోత్సవం, సదస్యం, చక్రస్థానం, శ్రీ పుష్పోత్సవం, నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు.

# డా.బాబు జగ్జీవన్ రామ్ మనందరికీ స్ఫూర్తి





కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 5 :** డా.బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎన్నో రకాలుగా సేవలు అందించి మనందరికీ స్ఫూర్తిగా నిలిచారని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు. ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, భారత తొలి ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు శనివారం కాకినాడ ఇంద్రపాలెం లేడీస్ లయన్స్ క్లబ్ వద్ద జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ కలెక్టర్ షణ్మోహన్, శాసనమండలి సభ్యులు పేరబత్తుల రాజశేఖరం, కాకినాడ పట్టణం, పెద్దాపురం శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, నిమ్మకాయల చిన్నరాజప్ప, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా,జిల్లా అధికారులు, వివిధ ప్రజాసంఘాల నాయుకులు, ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల ఉన్నతికి బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని సేవలు అందించి మనందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. అందరూ కలిసికట్టుగా సమిష్టిగా ఉండాలని ఎటువంటి సమస్యలు వచ్చిన వాటిని సామరస్యంగా, స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవాలి అని కలెక్టర్ సూచించారు. శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ భారతదేశ గర్వించదగ్గ వ్యక్తి బాబు

జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. స్వతంత్ర సమర యోధుడిగా ఆయన చేసిన పోరాటం, రాజ్యాంగ అమలులో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి చేసిన సేవలు ఆదర్శనీయమని ఆయన తెలిపారు. కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) మాట్లాడుతూ 45 సంవత్సరాలు పాటు పార్లమెంటులో ఎంపీగా ఉండి సుమారుగా 30 సంవత్సరాల పాటు రాజకీయంగా వివిధ హోదాల్లో పనిచేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం తొలి కార్మిక శాఖ మంత్రిగా, రక్షణ, సమాచార, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయ శాఖల మంత్రిగా, దేశ తొలి ఉపప్రధానిగా అమూల్యమైన సేవలు దేశానికి అందించారని ఆయన అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు కారణంగా దేశానికి అంతటికీ సమృద్ధిగా ఆహారాన్ని అందించడమే కాకుండా ఇతర దేశాలకు మన ఆహార ఉత్పత్తిని ఎగుమతి చేసే విధానానికి పునాది వేసారన్నారు. అదేవిధంగా హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ఎంతోకొంత తోటివారికి సహాయం చేసి ఆయన బాటలో పయనించాలని ఆయన కోరారు. ఆయన నడిచిన బాటలో పయనిస్తూ ఆయనను అనుసరించాలనన్నారు. ఆయన చేసిన సంస్కరణలు నేటి తరానికి, ఆదర్శంగా నిలుస్తాయని ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు. పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలుచేసారన్నారు. ఆయన అందించిన సహాయ, సహకారాలు ఎన్నటికీ మరువ లేమని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ లను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. బాబు జగజ్జీవన్ రావ్ సేవలను మనం గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ పనిచేయాలని ఎమ్మెల్యే చిన్న రాజప్ప అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీఆర్డీఏ పీడి జి.శ్రీనివాసరావు, సంక్షేమ శాఖ ఇన్చార్జి జేడీ ఎస్.శ్రీనివాసురావు, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ జె. సత్యవతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎం.లల్లి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున, ఐసీడీఎస్ పీడీ కె.విజయ కుమారి వివిధ శాఖల అధికారులు, ప్రజా, ఉద్యమ సంఘాల నాయుకులు, ఇతర ప్రజాప్రతినిధులు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, సాంఘిక సంక్షేమ శాఖ వసితి గృహ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్





**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 5:** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ఆర్ అండ్ బీ రోడ్డు వద్ద ఉన్న ఎస్సీ కాలనీ నుంచి శివాలయం వరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ఇతర పనులను శనివారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్తు మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఇర్రిపాక గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో కంబాల సూర్యనారాయణ నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డును జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ లబ్ధిదారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న శివకేశవుల దేవాలయాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దేవాలయ విశిష్టతను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు వివరించారు. అనంతరం శివ కేశవుల చిత్రపటాన్ని బహుకరించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, గండేపల్లి మండల టిడిపి యువ నాయకులు జాస్తి వసంత్, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, ఏలేరు, పుష్కర, సూరంపాలెం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ లు అడబాల భాస్కరరావు, బస్వ వీరబాబు, ఉంగరాల రాము, కందుల చిట్టిబాబు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జగ్గంపేట తహసిల్దార్ జేవిఆర్ రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఈఈ మల్లికార్జున, డీఈ ఉమాశంకర్, జేఈ నారాయణమూర్తి, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని గాయపరిచిన నీటి పిల్లి

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 05:** ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన సుంకర వెంకటరమణ కుమారుడు 8వ తరగతి చదువుతున్న విద్యార్థి వికాస్ ని గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం సమీపన ఉన్న పెద్ద కాలువలో స్నానానికి దిగగా నీటి పిల్లి గాయపరిచిందని తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు రెండు రోజులు పాటు సెలవు దినాలు కావడంతో పలువు విద్యార్థులతో కలిసి స్నానానికి వెళ్లారు. ఇదే నేపథ్యంలో స్నానానికి దిగిన వికాస్ ను నీటి పిల్లి గాయపరచగా బలమైన రక్తపు గాయాలు అయ్యాయి. దానితో స్థానికుల సహకారంతో ప్రభుత్వాసుపత్రి కి తరలించి వైద్యం అందజేశారు. గ్రామ సర్పంచ్ కట్టా శ్రీనివాస్, కొత్తపేట టిఎన్టియుసి అధ్యక్షులు తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను) మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులను కాలువలోని స్నానాలకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై పశుసంవర్ధక శాఖ ఏడి ఎల్ అనితను వివరణ అడుగగా నీటి పిల్లి చేపలను మాత్రమే తింటుందని మనుషులకు ఎటువంటి అపాయము చేయదని, ఒకవేళ చేసిన ఎటువంటి ప్రమాదము జరగదని తెలిపారు. నీటిపారుదల శాఖ వారు దీనిపైన తగు చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుచున్నారు.



# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 05:** సత్యం రాంపండు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దేశంలోని అణగారిన వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు మరియు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. శనివారం నాడు సీతానగరం మండలంలోని ఇనగంటి వారి పేట బాబు జగ్జీవన్ రావ్ యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో సర్పంచ్ సత్యం రాంపండు నేతృత్వంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామస్తుల సమక్షంలో కేక్ కటింగ్ చేశారు.. పేదల కోసం ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఆయన చేతుల మీదగా ప్రారంభించారుఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడు తూ భారత దేశంలో అనేక సంస్కరణలు తీసుకురావడమే గాక పరిపాలన దక్షితలో తన మార్కును చూపించి ఎంతోమందికి ఆయన ఆదర్శంగా నిలిచారన్నారు. దేశ ఉప ప్రధానమంత్రి గానూ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ తీసుకున్న అసంఖ్యాక నిర్ణయాలు దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డాయని, ముఖ్యంగా కేంద్ర వ్యవసాయ, ఆహార శాఖ మంత్రిగా ఆయన దేశంలోని ఆహార సమస్యల పరిష్కారం కోసం హరిత విప్లవానికి నాంది పలికారాన్నారు. ఎవరైతే వారు జీవించినంత కాలం ప్రజా హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకుని చెరగని ముద్ర వేసుకుంటారో అటువంటి వారికి విగ్రహాలను నెలకొల్పడం జరుగుతుందని ఆ కోవలోకే బాబూ జగ్జీవన్ రామ్ వస్తానన్నారు నిరుపేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన పురస్కరించు కుని అందరి నాయకులను సమన్వయం చేసుకుంటూ ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన ఇనగంటి వారి పేట బాబు జగ్జీవన్ రావ్ యూత్ సర్కిల్, సర్పంచ్ సత్యం రాంపండును ఈ సందర్భంగా జక్కంపూడి రాజా అభినందించారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా జక్కంపూడి రాజా కోరారు.. ఈ కార్యక్రమంలో కరుటూరి హరిబాబు, గుర్రాల జోష్ణ, సుజీ రాజు, సత్యం మదన్ మోహన్ బాబు, షేక్ ఇబ్రహీం, పెందుర్తి దాసు, సాదే చంటిబాబు గాడి రవికుమార్, యేసు, ఎల్లమిల్లి రాజు, శేఖర్ ఎల్లమీల్లి రాము, దూడపల్లి కిరణ్, కొల్లి వెంకన్న కొల్లి చిరంజీవి, ఐ.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

## కదలని మురుగు... దోమల ముసురు



**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 5 :** దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం ఏపూరు గ్రామంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో కచ్చా డ్రైన్ లలో మరుగు ముందుకు కదలడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్ధ్య కార్మికులు కచ్చా డ్రైన్ లలోని మురుగును చూసి వెళ్ళిపోతున్నారే తప్పా, మురుగు తొలగించే ప్రయత్నం చేయటం లేదని వ్యాఖ్యానిస్తున్నారు. కార్మికులు వచ్చి, పూడిక తీస్తున్న మురుగు ముందుకు కదలక పోవడంతో దోమలు వ్యాప్తి చెంది నివాసితులు అవస్థలు పడుతున్నారు. చిన్న కాలువలు కలిసే ప్రధాన కాలువలో సమస్య ఉందని, దీంతో వర్షం వచ్చినప్పుడు వర్షపు నీరు వెళ్లే దారి లేక గ్రామంలోని కళ్యాణమండపం రోడ్డు, సబ్ స్టేషన్ కు వెళ్లే ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచి రహదారులు చిద్రమవుతున్నాయని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి మురుగు ముందుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 05:**సీతానగరం మండలంలోని చిన కొండేపూడి రైతు సేవా కేంద్రం వద్ద శనివారం నాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తు బల రామకృష్ణ ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల కోసం గిట్టుబాటు ధరలు కల్పించామని, పండించిన ప్రతి గింజ కూడా కొనుగోలు చేస్తామని, రైతులకు కావలసిన పరికరాలు ధాన్యం సంచులు అవసరమైన మేరకు సకాలంలో అందిస్తామని, రైతును రాజుల బ్రతికేలా , రైతు కుటుంబాలకు నష్టం వాటిల్లకుండా చూసే భాద్యత మన ప్రభుత్వం తరపున నేను తీసుకుంటున్నాను అని సభాముఖంగాతెలియపరిచారు.

ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేశామని అలాగే గత ప్రభుత్వం ఇచ్చిన ధర కంటే ఇప్పుడు అధిక ధరకు కొనుగోలు చేసి రైతుల అభ్యున్నత్తికి పాటు పడే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలియజేసారు, అదే విధంగా గతంలో ధాన్యం అమ్ముకోవడానికి ఎక్కడో దూరంగా ఉన్న రైస్ మిల్లులకు వెళ్లి అమ్ముకునేవారని కానీ నేడు మీకు దగ్గరగా అందుబాటులో ఉండే ఏదైనా రైస్ మిల్ నందు ధాన్యం అమ్ముకునే వెసులుబాటు కల్పించామని పేర్కొన్నారు.రైతులకు ఎప్పుడు ఏ కష్టమొచ్చినా నేను మీకు అండగా ఉంటానని తెలియజేసారు,

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చిన రాముడు , ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ , అగ్రికల్చర్ ఏడి మల్లిఖార్జున రావు, ఎమ్మార్వో అంకం శ్రీనివాస్, మండలం వ్యవసాయ శాఖ అధికారి కే. సూర్య రమేష్, ఎమ్మెస్వో , జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## వట్లూరులో నిబంధనలు పాటించని ప్రైవేటు హాస్టళ్లు



**పెన్ పవర్, ఏప్రిల్ 05:**దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో నివాసిత గృహాల్లో హాస్టల్ నిర్వహణ పై ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. హాస్టళ్లలో ఇటువంటి భద్రత ప్రమాణాలు పాటించకుండా, విద్యాశాఖ నుండి అనుమతులు తీసుకోకుండా ఈ హాస్టళ్లను నిర్వహించడంపై విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి, గ్రామస్తుల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. హాస్టళ్లలో ప్రమాదాలు సంభవిస్తే తప్ప అధికారులు ఈ విషయంపై స్పందించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి సమీపంలో ఇంజనీరింగ్, తదితర విద్యాసంస్థలు ఉండడంతో అక్కడ చదివే విద్యార్థులు ఈ ప్రైవేట్ హాస్టలను ఆశ్రయిస్తున్నారు. మరో ప్రక్క నివాసిత గృహాల్లో ప్రైవేట్ హాస్టళ్లను నిర్వహిస్తున్నప్పటికీ పంచాయితీ అధికారులు వాటికి కమర్షియల్ టాక్స్ విధించకుండా నివాసిత గృహాల టాక్స్ మాత్రమే విధించడం తో వీటి సంఖ్య రోజుకి పెరుగుతోంది. హాస్టల్ ను బెల్టు షాపులు పక్కన, అపరిశుభ్ర వాతావరణానికి దగ్గరలోనూ నిర్వహించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు వాటి ప్రభావం తమ పిల్లలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రైవేటు హాస్టల్ లో హాస్టల్ నిర్వహణ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## జగ్గంపేటలో భారీ వర్షం



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 5:** జగ్గంపేట మండల వ్యాప్తంగా శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై నల్లని మబ్బులు కమ్ముకుని ఎడతెరిపి లేకుండా గంట పాటు వర్షం కురిసింది. అకస్మాత్తుగా కురిసిన వర్షంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లన్నీ జలమయ మాయ్యాయి. డ్రైనేజీలు పొంగి పొర్లాయి. ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో మామిడి, జీడి మామిడి పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఉదయం నుంచి ఎండ వేడిమికి ఉక్కపోతకు గురైన ప్రజలు సాయంత్రం కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడడంతో ప్రజలు సేదతీరారు.

## నేలకొరిగిన భారీ వృక్షం -స్టాంబించిన రవాణా



**మారేడుమిల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 5:-** అకాల వర్షాల కారణం గా శనివారం మారేడుమిల్లి మండలంలో భారీ ఇదురు గాలులతో కూడిన వర్షం రావడంతో మారేడుమిల్లి దేవరపల్లి గ్రామాల సరిహద్దు లో భారీ వృక్షం నెలకొరగడం తో గంటల తరబడి రవాణా స్టాంబించింది. శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలం వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరితో పాటు రోడ్డు ప్రమాదం లో గాయపడిన ఇరువురు వ్యక్తులను తరలిస్తున్న అంబులెన్సు కూడా గంటల తరాబడి నిలిచి పోయింది. మారేడుమిల్లి మండలం పుల్లంగి పంచాయతీ గుంపే నగండి గ్రామస్తులు మారేడుమిల్లి నుండి గుంపిన గండి వెళ్తుండగా ప్రమాదం సంభావించింది. వీరిని హుటా హుటిన రంపచోడవరం రిఫరల్ ఆసుపత్రి కి తరలిస్తుండగా గంటల పాటు స్టాంబించిన రవాణా లో ఇరుక్కు పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎట్టకేలకు స్థానిక గిరిజనులు సహాయంతో చేట్టు ను త్వరిత గతిన తొలగించందంతో రవాణా పునరుద్దరణ అయ్యింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకొని గమ్యం స్థానాలకు సురక్షతంగా చేరుకున్నారు.

## నేడు బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న జెండా స్థూపాల వద్ద బిజెపి పతాకాన్ని ఆవిష్కరించ నున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ శనివారం తెలిపారు. నియో జకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజి ,నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొంటారని తెలిపారు. ఉదయం బిజెపి కార్యాలయం, జీవి మాల్ సెంటర్, ఓవర్ బ్రిడ్జి, పాతూరు సెంటర్ వద్ద, పెద్ద మసీదు సెంటర్, ఓవర్ బ్రిడ్జి తణుకు బస్టాండ్ వద్ద బిజెపి పతాకం ఎగుర వేస్తారని శ్రీనివాస్ వివరించారు.

## జిల్లాలో గ్రామపంచాయతీలు టెండర్ల వ్యవస్థకు మంగళం పాడేసాయి





**జిల్లాలో గ్రామ పంచాయతీలలో అమ్మకాలు, కొనుగోళ్లు, వేలం పాటలు, పారిశుద్ధ్య సామాన్లు రిపేర్లు వంటి పనులు నిర్వహించాలంటే జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల ప్రకారం టెండర్లు పిలిచి, గుత్తి దారులను నియమించి వారికి మాత్రమే పనులు అప్పగించాలనే నిబంధన ఉన్నప్పటికీ వాటిని పాటించకుండా ఇష్టా రీతిన బిల్లులు పెట్టి చెల్లింపులు చేయడంతో నిధుల దుర్వినియోగం జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏలూరు జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీలు టెండర్ల వ్యవస్థకు మంగళం పాడేసాయి. ఇష్టా రాజ్యంగా గ్రామ పంచాయితీలు కొనుగోళ్లు, అమ్మకాలు, రిపేర్లు వంటి పనులు నిబంధనలు పక్కన పెట్టి గుట్టేదారులతో కాకుండా ఇతరులకు పనులు అప్పగించి, వారికి బిల్లులు చెల్లిస్తూ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ప్రచారం జరుగుతుంది.**

**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 5:** ఏ గ్రామ పంచాయతీ అయినా రోజువారీ మార్కెట్ పాటలు, వారపు సంత పాటలు, కబేళా, షాపింగ్ కాంప్లెక్స్ ఉన్న షాపుల వేలంపాట, పాత చౌకులు, లైవ్, సున్నం, బ్లీచింగ్, ఫాగింగ్ రసాయనాలు, పారిశుద్ధ్యం సేకరించే వాహనాల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, స్పేర్ పార్టులకు కొనుగోళ్లుకు సంబంధించి టెండర్లు పిలవకుండానే ఇష్టారీతిన ఇతరులకు పనులు అప్పగించి 15వ ఆర్థిక సంఘం నిధులు చెల్లింపులు జరుగుతున్నా పట్టించుకునే నాధుడు కరవయ్యాడు. దీంతో గ్రామపంచాయతీలు నిబంధనలకు పాత్ర వేసి పనులకు బిల్లులు చెల్లింపులు చేస్తున్నాయి.

దేనికి నిబంధనలు పాటించరు

పారిశుధ్య పర్యవేక్షణ పనులకు గాను కాంట్రాక్టు సిబ్బందిని నియమించడం, లైసెన్సు కలిగిన వారిని పారిశుధ్ధ్య వాహనాలకు డ్రైవర్లుగా నియమించడం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ సిబ్బందిని నియామకానికి ఫిట్టర్ లేదా ఎలక్ట్రీషియన్ విద్యార్హతలను పరిగణలోనికి తీసుకోకపోవడం వంటివి జిల్లా వ్యాప్తంగా అధిక శాతం పంచాయితీల్లో నెలకొంది.

తుప్పు పట్టని రిక్షాలకు, విద్యుత్ మోటార్లకు కాళ్లు వస్తున్నాయి

చిన్న చిన్న రిపేర్లకు నోచుకోకపోవడంతో అవి మూలన పడి కొన్ని తరలిపోతున్నాయి, మరికొన్ని చోరుల పాలవుతున్నాయి. ఒకటి, అర పనిచేస్తున్న వాటికి ఏడాదికి రెండు మూడు పర్యాయాలు రిపేర్లు అంటూ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేస్తున్నాయి. జిల్లా పంచాయతీ ఉన్నతాధికారి స్పందించి ఆర్థిక సంఘం నిధులు దుబారా కాకుండా, గ్రామ పంచాయతీలలో టెండర్ వ్యవస్థను పునరుద్ధరించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# పరిశోధనలకు పునాది సైన్స్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 5:**పరిశోధనలకు పునాది సైన్స్ అని ఏపీ నిట్ డీన్ ప్లానింగ్, డెవలప్ మెంట్ డాక్టర్ వి.సందీప్ సూచించారు. రాజమండ్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎం.ఎస్సి కెమిస్ట్రీ విభాగానికి చెందిన 33 మంది విద్యార్థులు ఏపీ నిట్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ దేశ ప్రగతికి, పురోభివృద్ధికి పరిశోధనలు ఎంతగానో దోహదపడ తాయని చెప్పారు. శాస్త్రవేత్తలు ఒక గొప్ప వైజ్ఞానిక ప్రాజెక్టు కోసం ప్రయోగశాలలో ఏళ్ళ తరబడి అంకితభావంతో పనిచేస్తారని, వారి స్ఫూర్తితో విద్యార్థులు కళాశాల స్థాయిలోనే సరికొత్త ఆలోచనలతో నవకల్పనకు బాటలు వేసుకోవాలని సూచించారు. శాస్త్ర, సాంకే తిక రంగాల్లో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న విప్లవాత్మక పరిణామాలను అంచనా వేస్తూ ముందుకు సాగాలన్నారు. ఫార్మసి, వ్యవసాయ, మెటీరియల్ సైన్స్, ఎన్విరాన్మెంట్, ఫుడ్, ఫోరెన్సిక్ వంటి రంగాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు న్నాయని, వాటిని అందిపుచ్చుకునే సాంకేతిక నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవాలని వివరించారు. ముందుగా విద్యార్థులు సైన్స్ ప్రయోగశాలలను సందర్శించి అక్కడ జరుగుతున్న పరిశోధనలు,ప్రాజెక్టుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మూర్తి, శర్మ, రంగారావు, శివ, దుర్గాప్రసాద్, సూర్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘ సేవలందించిన వ్యక్తి జగజ్జీవన్ రామ్ - శ్రీనివాసరావు



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 5.** దేశానికి 40 ఏళ్లు సుదీర్ఘంగా సేవలందించిన మహోన్నతమైనవ్యక్తి మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ అని మండల ప్రత్యేక అధికారి టి శ్రీనివాసరావు, ఎంపీడీవో బి ఎస్ ఎస్ శ్రీనివాసులు కొనియాడారు. జగజ్జీవన్ 117వ జయంతి వేడుకలు స్థానిక మండల పరిషత్ కార్యాలయం, ఎస్సీ వసతి గృహం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు. చదువు అన్నిటికీ మూలం కాబట్టి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనురాధ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన...



**అడ్డతీగల,పెన్ పవర్, ఏప్రిల్05:** అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలలో నివశిస్తున్న గర్భిణీ స్త్రీ లకు అవగాహనా అవసరం ఉందని హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ పండా. సతీష్ అన్నారు..
సామాజిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ప్రక్కల పంచాయతీలకు చెందిన నెలలు నిండిన గర్భిణీలు ప్రసవాలు హాస్పిటల్ లో చేసుకోవడం వల్ల తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని ,సిహెచ్సి డాక్టర్ ప్రసన్న దేవి తెలిపారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పలు జాగ్రత్తలపై తమ వైద్య సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఇంటి వద్ద ప్రసవాలు జరిగితే కలిగే నష్టాలు ఆసుపత్రిలో ప్రసవాలు జరిగితే తల్లి బిడ్డకు కలిగే లాభాలపై గర్భిణీ స్త్రీలకు వివరించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కౌన్సిలర్ నారే .వాసు మాట్లాడుతూ, రక్తహీనత ఉన్న గర్భిణీలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ,ఆరోగ్య సూత్రాలు పాటించాలని నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తూ వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని పండ్లు ,ఆకుకూరలు, పప్పు, మాంసము, చేపలు వంటివి తీసుకుంటే మంచిదన్నారు. గర్భిణీ స్త్రీలు పాటించే జాగ్రత్తలు వల్ల వారికి సాధారణ ప్రసవాలు ఎలా జరుగుతుందో డాక్టర్ ప్రసన్న దేవి వివరించారు. ఆలా జరగడంతో అప్పుడే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని శిశువుల్లో రోగ నిరోధక శక్తి పని తీరు మెరుగుపడుతుందని అన్నారు. వైద్యులు సూచనలు తప్పక పాటిస్తే సిజేరియన్ ప్రసవాలు జరిగేందుకు ఆస్కారం తక్కువగా ఉంటుందని, ప్రతి గర్భిణి తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యకరమైన శిశువులకు జన్మనివ్వాలని ఆమె అన్నారు. గర్భం దాల్చిన నుండి వైద్యులును సంప్రదించి పరీక్షలు చేసుకుంటూ మందులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది వరలక్ష్మి, రామలక్ష్మి, జి డి.ఏ దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆశాజ్యోతి డా.బాబూ జగ్జజీవన్ రామ్ 117 జయంతి వేడుకలు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 5:**స్వాత్రంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జజీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగింది.ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిలు గా గ్రామ సర్పంచ్ మెర్ల శ్రీరామ చంద్రమూర్తి, టీడీపీ గ్రామ ఉపాధ్యక్షుడు మెర్ల లక్ష్మపతి బాబు జగ్జజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ స్వతంత్ర పోరాట సమయంలో ఆయన సేవలను కొనియాడారు.విశిష్ట అదితిలుగా గంధం యాకోబు మాదిగ-ఎం.ఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి, ముప్పిడి రాజు -ఎం. ఎస్పీ మండల అధ్యక్షుడు, కొమ్మర సత్యనారాయణ, సవరపు సత్యనారాయణ, కౌలురి సుందరరావు, గ్రంధి పువ్వు రామరావు, ములగలేటి వెంకన్న, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత కొరవడి.. పగుళ్ళిచ్చి

**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 5 :** అధికారుల పర్యవేక్షణ లోపం.. గుత్తేదారుల ఇష్టారాజ్యంతో గ్రామీణ ప్రాంతాల్లో వేసిన రోడ్లు కొద్దికాలంలోనే దెబ్బతింటున్నాయి. ఈ పరిస్థితి దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం ఏపూరి గ్రామంలో నెలకొంది. గ్రామం లోని పలు కాలనీలకు ప్రవేశించే



ప్రధాన రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో నిర్మించిన రెండేళ్లకే ప్రధాన రహదారి మార్గం సిసి రోడ్డును చూసి ప్రజలు విసుపోతున్నారు. నిర్మాణపు పనులు చేసిన కొద్ది కాలానికే రోడ్డంతా పగుళ్ళు ఇచ్చింది. నిర్మించిన కొద్ది కాలానికె పగుళ్లు ఇవ్వడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారులు నాసిరకంగా పనులు చేస్తుంటే అధికారులు ఏమి చేస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ హాల్లో బాబు జగజీవన్ రావ్ జయంతి వేడుకలు

**జంగారెడ్డిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్:5:**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం జంగారెడ్డిగూడెం టౌన్ లో బార్ అసోసియేషన్ హాల్లో బాబు జగజీవన్ రావ్ జయంతి వేడుకలుఘనంగా నిర్వహించిన అధ్యక్షులు జి ఎస్ ఆర్ మూర్తి సెక్రటరీ విత్తనాల రాజు మరియు కమిటీ సభ్యులు సీనియర్. జూనియర్ న్యాయవాదులు పాల్గొని జయప్రదం చేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు వారు మాట్లాడుతూ జగజీవన్ రావ్ 117వ జయంతి జరుపుకోవడం మన పూర్వజన్మ సుకృతం దళితుల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల అభ్యుదయ నాయకుడు అని కొనియాడారు ఈయన 40 సంవత్సరాలు పార్లమెంటేరి యన్ గా వివిధ శాఖల కేంద్ర మంత్రివర్యులుగా కొనసాగి అనేక సంస్కరణలు చేసి దళితుల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహా యోధులుగా కొని ఆడారు ఈయన జయంతి వేడుకలు మానవాళి ప్రతి ఒక్కరు పాల్గొనాలని కుల మతాలకు అతీతంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు ఈ జయంతి వేడుకలు పాల్గొన్న



న్యాయవాదులు టీఎస్ ఎన్ మూర్తి ఆనంద్ ఎంజీఆర్ మోహన్ రావు బొడ్డు వాసు వింజమూర్ కిషోర్ మణికుమార్ వసంతరావు కృష్ణారెడ్డి కోటేశ్వరరావు లలిత కుమారి వరప్రసాద్ తదితరు న్యాయవాదులు పాల్గొని ప్రసంగించారు

## ఈదురు గాలులతో విరిగిన విద్యుత్ స్తంభాలు



**గోపాలపురం/దేవరపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 5 :**వాతావరణంలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకున్నాయి. వేసవిలో ఎండలు రోజురోజుకు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. భానుడి భగభగలకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఈ తరుణంలో వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. ఆకాశం ఒక్కసారిగా మేఘమృతమైయింది. ఉరుములు, మెరుపు లతో కూడిన గాలులు వీచాయి. ముఖ్యంగా దేవరపల్లి, గోపాలపురం గ్రామాల మధ్యలో ఉన్న పొలాల పరిసరాలలో ఈదురు గాలులు బాగా వీచాయి. శనివారం మధ్యాహ్నం సమయంలో వీచిన ఈ గాలులకు సుమారు 8 వరకు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. కొన్ని చోట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు సైతం నేలకొరిగాయి. రహదారుల వెంబడి ఉన్న చెట్లు,వృక్షాలు విరిగి విద్యుత్ వైర్లపై పడడంతో విద్యుత్ వైర్లు తెగి కింద పడ్డాయి. దీనితో విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. దేవరపల్లి ఎలక్ట్రికల్ ఏఈ సిహెచ్ వెంకట్రావు పర్యవేక్షణలో సిబ్బంది అడ్డుగా ఉన్న చెట్లను తొలగించి విద్యుత్ను పునరుద్ధరణ పనిలో నిమగ్నమయ్యారు. అందుకు సంబంధించిన పనులను శరవేగంగా





చేస్తున్నారు. అయితే ఈ అకాల గాలుల వలన తీవ్ర నష్టం వాటిలిందని పలువురు గగ్గోలు పెడుతున్నారు.

## జగజ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి. కూటమి నేతలు



**గోపాలపురం/దేవరపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 5.** భారత మాజీ ఉప ప్రధానిగా, స్వాతంత్ర సమరయోధునిగా, కేంద్ర మంత్రిగా బాబు జగజీవన్ రామ్ సుదీర్ఘకాలం తన సేవలను అందించారని కూటమి నేతలు కొనియాడారు. జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు దేవరపల్లి మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా జరుపుకున్నారు. దేవరపల్లిలో జరిగిన కార్యక్రమానికి జనసేన నియోజకవర్గ ఇన్చార్జి డి సువర్ణరాజు, టిడిపి సీనియర్ నాయకులు గన్నమణి హరికృష్ణ, సుంకర దుర్గారావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు తాతపూడి సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూటమి నేతలు మాట్లాడారు. జగజ్జీవన్ రామ్ 40 సంవత్సరాలు పాటు సుదీర్ఘంగా తన సేవలను దేశానికి అందించారన్నారు. దానికి ప్రధాన కారణం ఆయన ఆ రోజుల్లో ఉన్నత విద్య అభ్యసించటమే అన్నారు. నేటి యువత ఆయనని ఆదర్శంగా తీసుకుని విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించాలన్నారు. అలాగే సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కడిమి వీర కుమారి,మాజీ సర్పంచ్ సిర్ర రామారావు, మాజీ ఎంపీటీసీ కడిమిరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ ప్రముఖులు, బాబు జగజ్జీవన్ రామ్ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రామ నవమి సందర్భంగా. రేపు నాన్ వేజ్ విక్రయాలు బంద్.

**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 5 :**శ్రీ రామ నవమి సందర్భంగా ఆదివారం మండపేట లో నాన్ వెజ్ విక్రయాలు బంద్ చేస్తున్నట్లు పుర పాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. మండపేట లో వున్న స్లేటర్ హౌస్(కబేలా) మూసి వేస్తారని తెలిపారు. మార్కెట్, ఇతర ప్రాంతాల్లో ఎక్కడా మేక, కోడి, పంది, గొడ్డు మాంసాన్ని విక్రయించారదని ఆదేశాలు జారీ చేశారు. చేపలు అమ్మకాలు చేయకూడదని తెలిపారు. ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, షాప్ సిజ్ చేస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా బహిరంగ ప్రదేశాల్లో, ఇళ్లలో జంతు వధ చేస్తే చర్యలు వుంటాయని చెప్పారు.



## దళితుల ఆశా కిరణం బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు





### ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడపా నాగరాజు

**టి. నర్సాపురం,పెన్ పవర్, ఏప్రిల్ 5:** మండల కేంద్రంలో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతివేడుకలలో అడపా నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి,విగ్రహానికి పూలమాలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడిగా, ఉప ప్రధానమంత్రిగా భారతదేశానికి ఎనలేని సేవలు అందించిన ప్రజానాయకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ నందులకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఆయన స్వతంత్ర భారత ఉద్యమకారుడు. అలాగే కుల వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన పోరాటయోధుడు, హరిత విప్లవకారుడు, భారతదేశ ఉప ప్రధాని ఇలాంటి మహనీయుడు గురించి ఈ జన్మదినం వేడుకల్లో మిమ్మలందరిని కలుసుకొని మాట్లాడటం నాకు చాలా ఆనందదాయనియమైన విషయమని ఆయన తెలిపారు. టీ నర్సాపురం ఎస్సై జయ బాబు మాట్లాడుతూ ఈ దేశం శాంతిభద్రతలకు సౌభాగ్య నిలయం ఇలాంటి మహనీయుని జన్మదినోత్సవ సందర్భంగా మనం మన జీవిత అనుభవం లో ఒక మంచి స్ఫూర్తి పాఠాన్ని నేర్చుకోవాలని కొనియాడారు. నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని, దేశంలోని అణగారిన వర్గాల ప్రజల సంక్షేమ కోసం నిరంతరం శ్రమించిన నాయకుడని కొనియాడారు. సీనియర్ వైఎస్ఆర్ పార్టీనాయకుడు దేవరపల్లి ముత్తయ్య మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి జరుపుకోవడం మన పూర్వజన్మ సుకృతం దళితుల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల అభ్యుదయ నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ లంక జయబాబు, జనసేన ప్రోగ్రాం కమిటీ సభ్యులుసిహెచ్ నవీన్, నందిపాము రవి, నర్లపాటి దుర్గయ్య, జీజువారపు జయరాజు బొక్కా శ్రీను, వేల్పుల , రాయల పీరయ్య, నారపాము దుర్గారావు, మరియు బాబు జగ్జీవన్ రామ్ యూత్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిగా ముందుకు సాగాలి

- ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ (ఎంఎల్ )పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 05:**అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని సిపిఐ (ఎంఎల్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు పేర్కొన్నారు, శనివారం నాడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సీతానగరం మండలంలోని చిన కోండేపూడి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల కార్యక్రమాల్లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన అన్నారు, జగజ్జీవన్ రామ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ఆయన చూపిన మాటలో నేటి యువత ముందుకు సాగాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నందమూరి చిట్టి స్వామి, టి .రమేష్, సిద్దే నాగరాజు, చిడిపీ వీర్రాజు, చిడిపి దావీద్, చిడిపి వెంకటరమణ, చిడిపి సత్యానందం, చిటిపి శ్రీను, సిర్రా బ్రహ్మ కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

## నారాయణలో కిడ్స్ గ్రాడ్యుయేషన్

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 5:** స్థానిక రామారావు పేట లోని నారాయణ స్కూల్ లో కిడ్స్ గ్రాడ్యుయేషన్ వేడుకలు



శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి చిన్నపిల్లల డాక్టర్ చైతన్య కిరణ్ పాల్గొన్నారు. విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని పై తరగతులకు వెళుతున్న విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పా ట్రిక్, ఏజీఎం రామిరెడ్డి, ఆర్ ఐ బి సురేష్ ప్రిన్సిపాల్ యాన్సీ వైస్ ప్రిన్సిపాల్ భవాని పాల్గొన్నారు.

# వాడవాడలా ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు





- నేటి యువతకు ఆయనే ఆదర్శప్రాయం కావాలి
-ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివి
-మంత్రి సుభాష్

**కాజులూరు పెన్‌పవర్,ఏప్రిల్5:**కాజులూరు మండల పరిధిలోని కుయ్యేరు,గొల్లపాలెం అరుంధ తిపేట,కాజులూరు ఆశిష్,జగ్గజ్జీవన్ నగర్,తనుమళ్ల,అంద్రంగి తదతర గ్రామాల్లో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమాలను శనివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరై పలు చోట్ల ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ముందుగా మంత్రి సుభాష్ గొల్లపాలెం గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పలువురు కూటమి నేతలు,ఎమ్మార్పీఎస్ నాయకులు ,గ్రామ పెద్దలు జగ్జీవన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అంతకు ముందు గొల్లపాలెం గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక,గుబ్బల ఏసురాజు ,చుంద్రు వీర్రాజు చౌదరి,ఎమ్మార్పీఎస్ నాయకులు మంత్రికి ఘనస్వాగతం పలికారు.మంత్రి కేక్ కట్ చేసి పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దేశంలో సామాజిక సమానత్వం కోసం జగజ్జీవన్‌రామ్ చేసిన కృషి మరువలేనిదన్నారు. దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారని వివరించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.నేటి యువత ఆ మహనీయుడిని ఆదర్శంగాతీసుకోవాలని మంత్రి సూచించారు.దేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశానికి సేవలు అందించారని మంత్రి గుర్తుచేశారు.ముఖ్యంగా దళిత జాతి ఉద్ధరణ కోసం ఆయన ఎన్నో ఉద్యమాలు చేపట్టి, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించారని కొనియాడారు.దేశంలో కరువు విలయ తాండవం చేసిన రోజుల్లో ఆయన చేసిన కృషి అనితర సాధ్య మన్నారు.అనంతరం కాజులూరులో జగ్జీవన్ జయంతి కార్యక్రమంలో మంత్రి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. తర్వాత దుగ్గుదూరు, కుయ్యేరులో మంత్రి పాల్గొని జగ్జీవన్ జయంతి కార్యక్రమాల్లో పాల్గొని గ్రామస్తులకు జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.నియోజకవర్గంలో పలువురు వక్తులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ దేశానికి చేసిన సేవలను గుర్తుచేశారు.కుయ్యేరు గ్రామంలో మంత్రితో ఫోటోలు దిగేందుకు దళిత మహిళలు పోటీ పడ్డారు.కార్యక్రమంలో ఖండవల్లి శ్రీనివాస్,పలివెల రాజు, గుబ్బల ఏసురాజు,యాళ్ల కృష్ణారావు, తాతపూడి రాజు వీఆర్‌ఏ,తాతపూడి ప్రసాద్,పాదాల రాజు,కోకా హరి,కూటమి నాయకులు,గుత్తుల బుల్లిరాజు,పంపన కృష్ణ,అంగర శ్రీను,ధరణి,దళిత సంఘాల ప్రతినిధులు,మహిళలు తదితరు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 5 :**జగ్జీవన్ రాం జయంతిని మండపేట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండపేట కలువపువ్వు సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర కిసాన్ సెల్ కార్యవర్గ సభ్యులు వల్లభనేని రవీంద్రబాబు,జిల్లా బిజెపి కార్యదర్శి గొడవర్తి రామచంద్రపురం, పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు మద్దులసుబ్బారావులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కోన మాట్లాడుతూ అణగారిన వర్గాలకోసం పోరాడారని కొనియాడారు.

## బాబూ జగజ్జీవన్ రామ్ సేవలు అమోఘం.

- ఎమ్మెల్యే వేగుళ్ళ



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 5 :** డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఈ దేశానికి అందించిన సేవలు అమోఘం అని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మండపల్లి చంద్రశేఖర్ (దొరబాబు) ఆధ్వర్యంలో మండపేట మాదిగపేట లో నిర్వహించిన దివంగత భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు పరిచేందుకు జగజ్జీవన్ రామ్ విశేష కృషి చేశారన్నారు. ఆయన సేవలు దళితుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జగజ్జీవన్ రామ్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నవరపు సతీష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దూలి జయరాజు మాదిగ, పట్టణ టీడీపీ ప్రెసిడెంట్ ఉంగరాల రాంబాబు, టీడీపీ నాయకులు చాపల వీరబాబు, పెండ్యాల ప్రదీప్, వల్లూరి ఇందిరా దొరకయ్య, సాల్మన్, గోసాల ప్రసాద్, రాజు, ముమ్మిడివరపు నారాయణ, మోరంపూడి సూరిబాబు, గంధం శ్రీను, మోరంపూడి విజయ్, గుండు తాతరాజు, పెండ్యాల వెంకటేష్, బొమ్ము గంగాధర్ , గోసాల నవీన్ ,బొద్దపాటి మోషే, దూలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది టన్నుల బెల్లాన్ని పంపిణీ చేసిన యమ్ యల్ ఏ చింతమనేని ప్రభాకర్





**దెందులూరు,పెన్ పవర్, ఏప్రిల్:5:**దెందులూరు నియోజకవర్గం లోని వివిధ గ్రామాల్లో ఉన్న 500 రామాలయాలకు ఎనిమిది టన్నుల బెల్లాన్ని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పంపిణీ చేశారు. దుగ్గిరాలలోని టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఈరోజు బెల్లం పంపిణీ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ సందర్భంగా దెందులూరు నియోజకవర్గం లోని గ్రామాల్లో ఉన్న శ్రీరామ దేవాలయాలకు పానకం ఏర్పాటు చేసుకునే విధంగా ఎనిమిది టన్నుల బెల్లాన్ని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీరామనవ శుభాకాంక్షలు తెలిపారు.

# కోళ్లు వ్యర్ధాలు తరలిస్తున్న లారీ సీజ్



**పెదపాడు, పెన్ పవర్, ఏప్రిల్:4:** ఏలూరు జిల్లా పెదపాడు ఎస్సై శారద సతీష్,కు అందిన సమాచారం మేరకు శనివారం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పెరికిదు రోడ్డులో ఒక మినీ లారీలో కోడి వ్యర్థాలు తరలిస్తున్నట్లు గుర్తించి, ఆ లారీని, కోడి వ్యర్ధాలను సీజ్ చేశారు. ఈ కేసులో లారీ డ్రైవర్,వాహన యజమాని, చేపల చెరువు యజమాని పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అలాగే సీజ్ చేసిన కోడి వ్యర్థాలను ధ్వంసం చేశారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో జగ్జీవన్ జయంతి కార్యక్రమాలు





**కాజులూరు పెన్‌పవర్,ఏప్రిల్5:**మండల పరిధిలోని తహశీల్దార్,ఎంపీడీవో,తదితర కార్యాలయాల్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.కాజులూరు మండల రెవెన్యూ కార్యాలయంలో ముందుగా మండల తహశీల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూరు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది పాల్గొని జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో డీటీ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ పైడిమళ్ల వేంకటేశ్వరరావు,వీఆర్వోలు దేగల సుబ్రహ్మణ్యం,విష్ణు,కట్టా సత్య నారాయణ,వీఆర్ఏ రాజు,కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జె.రాంబాబు ఆధ్వర్యంలో జగ్జీవన్ చిత్రపటానికి అన్యం రాము పూల మాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం ఎంపీడీవో, కూటమి నాయకులు పూలమాలలు వేశారు.కార్యక్రమంలో ఏవో పద్మలత, జి.సూర్య నారాయణ,జూనియర్ అసిస్టెంట్ వి.మైథిలి,వెంకటేశ్వరరావు, గోవిందు, కాజులూరు పంచాయతీ కార్యదర్శి కె.ఈశ్వరి,పలువురు కార్యదర్శులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గాలి వానలకు చెట్లు రోడ్డుపై పడిపోవటంతో వెంటనే స్పందించిన శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:5:**చింతలపూడిలో శనివారం గాలి వాన సృష్టించిన బీభత్సానికి చింతలపూడి పట్టణంలో చెట్లు నేల కూలడంతో ప్రధాన రహదారిలో రాకపోకలు స్తంభించిపోయాయి. సుబ్బీం పేట మరికొన్ని ప్రాంతాల్లో దుకాణాలు, చెట్లు నేలకొరవడంతో కొందరికి గాయాలయ్యాయి. సుడిగాలి బీభత్సాన్ని గుర్తించిన శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ అధికారులను అప్రమత్తం చేసి రాకపోకలకు అంతరాయం గారోడ్డు పై పడిపోయి ఉన్న చెట్లను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా సుడిగాలి సృష్టించిన బీభత్సంలో పలుచోట్ల గాయపడి చింతలపూడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను శాసనసభ్యులు రోషన్ కుమార్ పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వైద్యులు క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునే విధంగా చికిత్స అందించాలన్నారు. చింతలపూడి మున్సిపల్ కమిషనర్ పావని చింతలపూడి ఎస్సై కుటుంబరావు రెవిన్యూ అధికారులు రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు

# శ్రీరామనవమికి సిద్ధమైన రామాలయాలు





**గోపాలపురం,పెన్ పవర్ ,ఏప్రిల్ 5:**హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా జరుపుకునే పండుగలలో శ్రీరామనవమి ఒకటి. పూర్వకాలం నుండి శ్రీరామనవమి పర్వదినానికి ఒక ప్రత్యేకత ఉంది. మారుమూల గ్రామాలలో సైతం రామాలయాలు ఉండటంతో ప్రతి గ్రామంలో ఉన్న ఆలయాల వద్ద శ్రీరామనవమి వేడుకలను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ. ఒక్కొక్క గ్రామంలో ఒక్కోరకంగా ఈ పండుగను జరుపుకుంటారు. కొన్ని గ్రామాలలో తొమ్మిది రోజులు, మరి కొన్ని గ్రామాలలో వారం రోజులు, మరికొన్ని గ్రామాలలో ఐదు రోజులు వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. భద్రాచలంలోని సీతా రాముల ఆలయం వద్ద జరిగే వేడుకలను ఆదర్శంగా తీసుకుని కళ్యాణం జరుపుతూ ఉంటారు. మొదటిరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణాన్ని జరిపిస్తారు. కళ్యాణానికి స్వామివారికి వడపప్పు, పానకాలను సమర్పిస్తారు. బెల్లం, మిరియాలు , యాలకులు,నీరుతో చేసిన ఈ పానకాన్ని ఆ వడ పప్పుని ప్రతి ఒక్కరూ ప్రసాదంగా స్వీకరిస్తారు. ఎప్పుడు సాధారణంగానే ఈ పండుగ జరుగుతూ ఉంటుంది. గత రెండు మూడు దశాబ్దాల క్రిందట ఈ పానకం కోసం గ్రామంలోని ప్రజలు ఎంతో ఆత్రుతతో ఆయా గ్రామాలలోని ఆలయాల వద్ద ప్రజలు వివిధ రకాల పాత్రలతో బారులు తీరి నిలబడి ఉండేవారు. భద్రాచలంలో కళ్యాణం తంతు ముగిసిన తర్వాతే ఇక్కడ ఈ పానకం పోసేవారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాలకు రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించేవారు. పరిసరాలను దేదీప్యమానంగా అందంగా తయారు చేసేవారు. ఆలయాలలో ఉదయం,సాయంత్రం జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతూ ఉండేవారు. ప్రతిరోజు రాత్రి వీధి సినిమాలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహించిన రోజులు ఉంటేవి ఉండే. ప్రజలు రాత్రి సమయాలలో వాటిని తిలకించేవారు. అయితే ఇప్పుడు ఆలయాలతో పాటు భక్తుల సంఖ్య సైతం పెరిగింది.అయితే గత కొన్ని దశాబ్దాల క్రిందట కళ మాత్రం కానరావడం లేదు. పూజలు తోటే సరిపెడుతున్నారే తప్ప సాంస్కృతిక కార్యక్రమాలు మాత్రం అంతంత మాత్రం గానే కనిపిస్తున్నాయి. దీనితో ఉత్సవాలు గ్రామాలు కళతప్పుతున్నాయని చెప్పవచ్చు.

## నాటు సారాయి స్థావరాలపై చింతలపూడి ఎక్సైజ్ వారు మెరుపు దాడులు



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:5** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ %౦% ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్,ఏలూరు కె.వి.యన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ %౦% ఎక్సైజ్ ఆఫీసర్ (%ఖాజుూ%) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ %౦% ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో టి .నర్సాపురం మండలం తిరుమలదేవిపేట గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై,దాడులు నిర్వహించగా అబ్బదాసరి సత్యానారాయణ,అను వ్యక్తి వద్ద నుండి రెండు ప్లాస్టిక్ డ్రమ్ము లలో ఉన్న (200) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి, (500) గ్రాములు ఈస్ట్,(250) గ్రాములు అమోనియా ను స్వాధీన పరచుకొని,తనకు బెల్లం సరఫరా చేసిన వ్యక్తి మద్యన్నపువారిగూడెం గ్రామము లో సుబ్బారావు జనరల్ స్టోర్స్ దుకాణము యజమాని అయిన కాకి సుబ్బారావు వద్ద నుండి (110) కేజీలు బెల్లం ను స్వాధీన పరచుకొని , అతనిని కూడా అదుపులోకి తీసుకొని వారి ఇద్దరి పై కేసు నమోదు చేయడమైనది ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు ,అబ్దుల్ ఖలీల్, జె.జగ్గరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు

# బాబు జగజ్జీవన్ రామ్ స్ఫూర్తి ప్రదాత: బాబురావు, నాగరాజు

- పెనుమదంలో ఘనంగా జగజీవన్ రామ్ జయంతి వేడుకలు





**పెనుమంట్ర (పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్ 5:** బాబు జగజ్జీవన్ రామ్ అందరికీ స్ఫూర్తి ప్రదాత అని పెనుమదం గ్రామ సర్పంచి తానేటి బాబురావు, పెనుమదం గ్రామ అధ్యక్షుడు నాగరాజు అన్నారు. పెనుమదం గ్రామం లో శనివారం పెనుమదం గ్రామ ఎనిమిది దళిత పాలాల ఎమ్. ఆర్. పి. ఎస్ అధ్యక్షులు బోసుపాముల నాగరాజు ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా గ్రామ సర్పంచ్ తానేటి బాబు రావు పాల్గొని మాట్లాడారు. ముందుగా చిత్ర పటలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సి వర్గీకరణ చేసిన సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల గౌరవ అధ్యక్షులు నూటికర్తి శ్యాంబాబు, మండల అధ్యక్షులు నాగేంద్ర బాబు, ఎమ్మార్పిస్ గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ యార్లగడ్డ ప్రసాద్, సెక్రటరీ కాటూరి సువర్ణ రాజు, జాయింట్ సెక్రటరీ దొడ్డపాటి రాంబాబు, కమిటీ సభ్యులు యు. శ్రీను, కె. కిషోర్, డి. నాగరాజు, పి. నాగరాజు, డి. శ్రీను, ఎన్.చంద్రశేఖర్,పి. కిరణ్, బి. మోషే, ఎమ్. రమణ, ఎల్. శ్రీను, కె. శ్రీను, టి. అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ఏఎంసీ చైర్మన్ అడపా భరత్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన కన్నబాబు



**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 05 :** జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అడపా భరత్ కుమార్ ను శనివారం క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు,ఇతర నాయకులు కామరాజుపేటలో అడపా భరత్ కుమార్ స్వగృహంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.పూల మాలు,శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి సుదీర్ఘ సేవలందించినటువంటి అడపా భరత్ కుమార్ కు జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి దక్కడం సంతోషదాయకం అన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పించడంలో స్థానిక శాసనసభ్యులు,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందన్నారు. రాజకీయంగా ఎన్నో గెలుపోటములు చూసిన అడపా భవిష్యత్తులో మరిన్ని రాజకీయ పదవులు అధిరోహించాలని, అదే విధంగా టిడిపి బలోపేతానికి తన వంతు కృషి అందించడానికి అడపాకు భగవంతుడు ఆయుఃరారోగ్యాలు ప్రసాదించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సిద్ధ చంటి, మండల టిడిపి ఉపాధ్యక్షులు మండిగ బాలాజీ, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అల్లాడ అరుణ, కృష్ణునిపాలెం గ్రామపార్టీ అధ్యక్షులు కొంగరపు రాజు, బూత్ ఇన్చార్జ్ అండుబోయిన గోవిందు, గ్రామయువత అధ్యక్షులు మేడిరాజు, గ్రామ కార్మిక అధ్యక్షులు గొర్రెపూడి సూర్య ప్రకాశరావు ,తేజ తదితరులు పాల్గొని భరత్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భముగా టీడీపీ నాయకులు ఘన నివాళి



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 5 :** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు భారతదేశపు మొట్టమొదటి దళిత ఉప ప్రధాని డా బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు,శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం గార్లు మహనీయుని చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు , ఎమ్మెల్సీ రాజశేఖరం మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అమలు చేసిన చట్టాలు నేటికీ స్థిరంగా నిలిచాయన్నారు. బంగ్లాదేశ్ తో జరిగిన యుద్ధంలో ఆయన రక్షణ శాఖ మంత్రిగా పని చేస్తున్నప్పటికీ, సైనికులతో కలిసి గడిపి వారిలో స్ఫూర్తి నింపి విజయం సాధించేందుకు తనవంతు కృషి చేశారన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో ఎన్నో సంస్కరణ తీసుకువచ్చి దేశ అభివృద్ధికి కృషి చేశారన్నారు. 75 సంవత్సరాల భారత చరిత్రలో 55 సంవత్సరాలు పాటు ఈయన పార్లమెంటేరియన్ గా కొనసాగడం విశేషమన్నారు. ఈ కార్యక్రమములో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా, నురుకుర్తి వెంకటేశ్వరరావు, కొల్లాబత్తుల అప్పారావు, సీకోటి అప్పలకొండ, పలివెల రవి అనంత కుమార్, బంగారు సత్యనారాయణ, బుంగా నాగరాజు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి -ఎమ్మెల్యే మద్దిపాటి





**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 5:** యువత జీవితాలను మహనీయుల జీవితాలను తెలుసుకుని వారిని ఆదర్శనీయంగా తీసుకోవాలని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని, మాజీ మంత్రి, స్వతంత్ర సమరయోధుడు అయినటువంటి బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పెద్దగూడెం గ్రామంలో జరిగిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే మద్దిపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న ఎస్సీ సామాజిక భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం జగజీవన్ రామ్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఎన్నో దశబ్దాలు అయినప్పటికీ ఇప్పటికీ దళిత వాడల్లోని ప్రజలు ఆర్థిక ఇబ్బందులు అసమానతలతో బాధపడుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక గర్భిణీ స్త్రీ డలేరియా వ్యాధి బారిన పడిన సన్నివేశం తన హృదయాన్ని కదిలించిందన్నారు. మీరంతా విద్యా ,ఉద్యోగ, వ్యాపార రాజకీయ రంగాల్లో రాణించాలని అన్నారు. ముఖ్యంగా యువత చిరు వ్యసనాల బారినపడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అటువంటివారిని చూస్తూ ఉపేక్షించేది లేదని స్తుతి మెత్తగా మందలించారు. సమాజానికి ఆరోగ్యవంతమైన యువత ఎంతో అవసరమని అన్నారు. యువత విద్యా పై దృష్టి సాధించి వ్యసనాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. అలాగే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సన్మార్గంలో పయనించాలని సూచించారు. అలాగే ఉప్పరగూడెంలో మాజీ ఎంపీటీసీ కూనపం ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో జగజీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, నాయకులు ఈలి శరత్ బాబు, జ్యేష్ట శ్రీధర్, బురెడ్డి వాసు, మద్దిపాటి రమేష్, జ్యేష్ట శ్రీనివాసరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు తానేటి వీర రాఘవులు, తానేటి స్టీవెన్, జయరాజు, కొడవటి చిన్న వెంకటేశులు, నాగేశ్వరరావు, జగజీవన్ రావ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య మహిళా కళాశాలలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 5 :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కరుణ అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమం లో ఆదిత్య డిగ్రీ, పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా? బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్ ఎంత వివక్ష ఎదుర్కొనప్పటికి, బనారస్ విశ్వవిద్యాలయం నుంచి, కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి ఉన్నత విద్య అభ్యసించారన్నారు. చదువుకునే సమయంలో ఎదుర్కొన్న సంఘటనలు అతడిని సామాజిక అణచివేతకు వ్యతిరేఖంగా పోరాడేలా పురికోల్పయన్నారు. అతని ధైర్యం, పట్టుదలే 30సం? కేంద్రమంత్రిగా పనిచేసే రికార్డును యిచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బీహార్ చాంద్వాలో 1908 ఏప్రియల్ 5న జన్మించారు. జగ్జీవన్ రామ్‌ను బాబుజీ అని పిలుస్తారు అన్నారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. జగ్జీవన్ రామ్ జీవితం,సందేశాలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయని ఆమె అన్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ ఎమ్. శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కుమారి కె. నవ్య, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ కు ఎస్పీ ఘన నివాళులు.

**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 5 :** మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఘన నివాళులు అర్పించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి గౌరవ వందనం సమర్పించారు. డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా, కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంనందు వారి చిత్రపటాన్ని పుష్ప మాలాంకృతం చేసి కాకినాడ జిల్లా ఎస్పీ,జిల్లా పోలీస్ అధికారులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు,ఏఆర్. డీఎస్పీ శ్రీహరి రావు, జిల్లా కార్యాలయ వివిధ విభాగాలు ఇన్స్పెక్టర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# సానా సతీష్ బాబు కార్యాలయంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు .

**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 5 :** రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు ఆదేశాల మేరకు శనివారం బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కాకినాడలోని సానా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి మాజీ ఉప ప్రధాని పార్లమెంటులో నాలుగు దశాబ్దాల సుదీర్ఘ సేవ, అనేక మంత్రి పదవులను అలంకరించి ఆ పదవులకే వన్నెతెచ్చేలా దేశానికి చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయి అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీ సానా సతీష్ బాబు అనుచరులు, అభిమానులు కార్యకర్తలు,కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి క్యాంపు కార్యాలయం లో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఆరిగెల



శ్రీనివాస్ (బున్ని), మేకా లక్ష్మణమూర్తి, గుత్తుల రమణ, దుర్గాప్రసాద్, రాము నాయుడు, బచ్చుల గోవిందు, చింతా కామేష్, బడే కృష్ణ, రంగా, దొరబాబు, డివివి రావు,వాసు, రవి, కోటిపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిజిహెచ్ లో ఐసి హెచ్ హెచ్ సెంటర్ ప్రారంభం

**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 5 :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి నందు ఇంటిగ్రేటెడ్ సెంటర్ ఫర్ హిమోగ్లోబినోపతిస్, హిమోఫిలియా ప్రారంభించబడినది. ఈ ఐ సి హెచ్ హెచ్ సెంటర్ కు నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ఏపీ బ్లడ్ సెల్ వారు 24 లక్షల ఖరీదైన పరికరాలు బహుకరించారు. ఈ ఐ సి హెచ్ హెచ్ సెంటర్ ను డిఎంఈ డా. డీఎస్వీఎల్ నరసింహం , ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎస్ లావణ్యకుమారి , డిప్యూటీ సూపరింటెండెంట్ డా. విఠల్ , వైస్ ప్రిన్సిపాల్ డా శశి , పాథాలజీ విభాగాధిపతి డా. రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ పరికరముల ద్వారా జన్యుపరమైన ఎరుపు రక్త కణములకు వచ్చే వ్యాధులు అనగా సికిల్ సెల్ ఎనీమియా, తలసేమియా, హీమోగ్లోబినోప్యాథీస్, హిమోఫిలియాలను నిర్ధారించడానికి ఉపయోగపడతాయి. ఈ కార్యక్రమంలో భాగంగా సూపరింటెండెంట్ డా. ఎస్ లావణ్యకుమారి 24 గంటల ల్యాబ్ నందు హెమటాలజీ అనలైజర్ ప్రారంభించారు. ఈ పరికరం ద్వారా త్వరితగతిన సిబిసి పరీక్షలు రోగులకు అందజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. దీనివలన ఒపి పేషెంట్లకు ఏరోజుకారోజు రిపోర్టులు ఇవ్వడం ద్వారా అదే రోజున ఔషధములు ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమమునకు పలు విభాగముల విభాగాధిపతులు, ఫాకల్టీ, హాస్పిటల్ సిబ్బంది హాజరయ్యారు.



## మండలంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 5:** ఎంపీడీవో ఆఫీసులో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు కె.బాపన్న దొర ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, ఉప ప్రధానిగా భారతదేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఆయన జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించడం ఆయన సేవా నిరతికి నిదర్శనమని కొనియాడారు. కొన్ని శాఖల ఉద్యోగులు ఈయన జయంతిని సెలవు దినంగానే చూశారే తప్పా, కనీసం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేయలేకపోవడం విచిత్రమని ఆరోపించారు.

## ఘనంగా 117వ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు





**ధర్మాజీగూడెం, పెన్ పవర్, ఏప్రిల్:5:** ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలంలో ధర్మాజీగూడెం లో శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి మరియు డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు, శాసనసభ్యులు మాట్లాడుతూ దేశానికి తొలి మాజీ ఉప ప్రధానిగా చేసిన ఘనత జగజ్జీవన్ రామ్ దక్కిందని అలాగే ఆయన చేసినటువంటి పదవులు ఎన్నో ఉన్నాయని,ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాత అని మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాలకురెండు కళ్ళు లాంటివారని చెప్పి కొనియాడారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు యువ నాయకులు యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## జగజ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 5:**జగజ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొని ఘన నివాళులు అర్పించారు. మండలంలోని కృష్ణయ్య పాలెం, పడాల,పెంటపాడు ఎస్సీ పేట, ఉమామహేశ్వరం, యాగర్లపల్లి గ్రామాల్లో జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. కృష్ణయ్యపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన జగజ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. పెదతాడేపల్లి ఎస్సీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత ఉప ప్రధానిగా, కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రి గా పలు ఉన్నత పదవులు చేసిన మహనీయుడు జగజ్జీవన్ రామ్ అన్నారు. వెనుకబడిన తరగతుల వారికి, ఆర్థిక అసమానతలు, కులవివక్షత రూపు మాపే విధంగా ఎన్నో పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. ఆయన జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రతి ఏడాది జరుపుకోవడం సంతోషమని తెలిపారు. మన పిల్లలకు మంచి భవిష్యత్తుని ఇచ్చే విధంగా తీర్చిదిద్దాలని, ఆర్థికంగా వెనుకబడిన వారికి కూటమి ప్రభుత్వం వృద్ధాప్య పింఛను, ఉచిత విద్య, ఉచిత వైద్యం , కులగణన చేసి రిజర్వేషన్ కల్పించిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో..

భారతదేశపు మొట్టమొదటి

దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి యాగర్లపల్లి లో నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, నరసాపురం పార్లమెంట్ మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు, పట్టణ బిజెపి అధ్యక్షుడు దువ్వా శ్రీను, రామగాని సత్యనారాయణ పాల్గొన్నారు.

## మద్యం అక్రమ విక్రయదారుడు అరెస్టు




**పెనుమంట్ర (పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్ -5:** అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని పాలకొల్లు ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి అరెస్ట్ చేశారు. స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు, చేసి అతని నుంచి 7 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కోడూరు మండలం పండిత్వేలూరు గ్రామానికి చెందిన జి శ్రీనివాస్ పై కేసు నమోదు చేశారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు మరియు సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు. అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ హెచ్చరించారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ





**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు ముప్పై వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 2,18,640, అన్నదాన విరాళాల ద్వారా రూ. 76,104, కేశఖండన ద్వారా రూ. 6,880, తులాభారం ద్వారా రూ. 200, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 24,000, స్వామి వారి కానుక ద్వారా రూ. 110, మొత్తం రూ. 3,25,934 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు ఐదు వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహణ





- వెరిఫికేషన్‌కు భారీగా హాజరైన దరఖాస్తు దారులు
- ప్రశాంతంగా దరఖాస్తుల పరిశీలన

**కాజులూరు పెన్‌పవర్,ఏప్రిల్ 5:**మండల పరిధిలోని జిల్లాపరిష్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన బీసీ, కాపు రుణాల దరఖాస్తుదారుల సర్టిఫికెట్ల పరిశీలన ఎంపీడీవో జె.రాంబాబు ఆధ్వర్యంలో శనివారం అట్టహాసంగ జరిగింది.ఇంటర్వ్యూకి జనం భారీగా తరలి రావడంతో ఆ ప్రాంగణం అంతా సందడి వాతావరణం నెలకొంది.అయితే ముందుగానే అధికారులు ఇంటర్వ్యూకి వచ్చిన లబ్దిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఏ పంచాయతీకి ఆపంచాయతీ సిబ్బందిని, బ్యాంక్ సిబ్బందిని ముందుగానే లిస్ట్ అవుట్ చేసి ఆయా గ్రామాల వారికి ప్రత్యేక రూమ్‌లు ఏర్పాటు చేశారు.ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎంపీడీవో ఎప్పటికప్పుడు మైక్ లో ఎనౌన్స్ చేసేవారు. ముందుగా మీ గ్రామ సచివాలయం స్టాఫ్‌ను కలవండి,అనంతరం బ్యాంక్ అధికారులను కలిసి మీ దరఖాస్తు వెరిఫికేషన్ పూర్తి అయిన తర్వాత ఎంపీడీవో సిబ్బందికి,అప్పగించాలని సూచించారు. ఒకానొక దశలో ఇంటర్వ్యూకు వచ్చిన దరఖాస్తు దారులు స్టేజ్ మీదకు దూసుకొచ్చి, ఒక్కసారిగా క్రౌడ్ పెరగడంతో, ఎంపీడీవో వారందరికీ ఓపికగా సమాధానం చెపుతూ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ అయిన వారంతా ఇంటికి వెళ్లిపోవచ్చని చెప్పడంతో ఒక్కసారిగా హైస్కూల్ ప్రాంగణం ఖాళీ అయిపోయింది.అయినప్పటికీ అందరి దరఖాస్తులు పూర్తిగా పరిశీలన చేసిన అనంతరం బ్యాంక్ అధికారులతో ఆయన కార్యాలయానికి చేరుకున్నారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు దారులు లేటుగా వస్తే ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిని దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు.దాంతో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ ముగిసిందని ఎంపీడీవో మీడియాకు వివరించారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, వెలుగు ఏపీఎం కె.సురేష్, సీసీ జ్యోతి,పంచాయతీ కార్యదర్శులు కె.వి.రవి ప్రసాద్,కె.ఈశ్వరి, కె.అనంతలక్ష్మి,ఎండీ జలాల్, సీహెచ్ సూర్యప్రకాశ్‌రావు, హేమాదేవి, పి.మహాలక్ష్మి,ఇ.శృతి, డి.ప్రతాప్, రాజ్‌కుమార్,మోహన్,షేక్ జహంగీర్, ఇశాంత్, రవి,సచివాలయం సిబ్బంది శివ, శ్రావణి,రాం విలాస్,రమేష్, విజయ్, పద్మ,దేవు రామకృష్ణ, పేరాబత్తుల సుధాకర్,తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు.



- జయంతి వేడుకల్లో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్





**కిర్లంపూడి,పెన్ పవర్ ఏప్రియల్ 5:** కిర్లంపూడి మండలంలో పలు గ్రామాల్లో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.కిర్లంపూడి మండలం శృంగారయుని పాలెం గ్రామంలో జీవన అరుంధతి సంక్షేమ సేవా సంఘం యువ నాయకులు గండేటి డేవిడ్ రాజు,తలుపులయ్య, ఆనందరావు, వీరబాబు, డేవిడ్ రాజు పలువురు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, పలువురు కూటమి నాయకులు,గ్రామ పెద్దలు ముఖ్య అతిథులుగా పాల్గొని బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను తెలియ జేయడమే కాకుండా బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప నాయకుడని అన్నారు, నేటి యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఎస్ తిమ్మాపురం గ్రామంలో దళిత నాయకులు, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు స్థానిక సర్పంచ్ మందేటి వీరలక్ష్మి పెద్దిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ఆయా గ్రామాల నాయకులు గొడే బాల, డాక్టర్ సత్యానందం,కానూరి కాసులు పలువురు దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.మండలంలోని జగపతినగరం, వీరవరం గ్రామంలో ఉన్న బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, యూత్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి



**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 05:** మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబుజగజ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమాన్ని మండలంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. స్థానిక ఠానా సెంటర్ ,సంజీవయ్య నగర్, రంపఎర్రంపాలెం ఇతర గ్రామాల్లో జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓర్పుకు సహనానికి మారుపేరుగా స్వాతంత్ర్య సమరయోధునిగా సంఘ సంస్కర్తగా అస్పృశ్యతను ఎదిరించిన జ్ఞాన వికాసి జగజ్జీవన్ రామ్ అని పిన్నవయసులోనే రాజకీయాల్లోకి వచ్చి ఎక్కువ కాలం మంత్రిగా పనిచేసిన బాబు జగజ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు, మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# భారీ బైక్ ర్యాలీకి తరలిరండి

### లిరామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పిలుపు



**గోకవరం, పెన్ పవర్,ఏప్రిల్ 05 :** రాజమహేంద్రవరం శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన ఆదివారం నిర్వహిస్తున్న భారీ బైక్ ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకుని, శ్రీరామనవమి శోభయాత్రకు భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ ప్రాంగణం నుంచి ఆరోవ తేదీన ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఈ బైక్ ర్యాలీ ప్రారంభమై,వీరలంకపల్లి బావోజిపేట, గుమ్మళ్ళదొడ్డి, మీదుగా కోరుకొండ చేరుకుంటుందని, అక్కడ నుండి రాజమహేంద్రవరం చేరుకుంటుందన్నారు. గోకవరం నుంచి రాజమహేంద్రవరం వరకు కూడా ప్రతి గ్రామం నుంచి రామసేన సభ్యులు బైక్ ర్యాలీలో పాల్గొని, ఒక సమూహంగా రాజమహేంద్రవరం చేరుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పుష్కర ఘాట్ నుండి మధ్యాహ్నం 3 గంటలకు మొదలై ఆర్యాపురం, పేపర్ మిల్, దుర్గగుడి, కంబాల చెరువు, సురుచి జంక్షన్, ఏ.వి. అప్పారావు రోడ్డు, రామాలయం జంక్షన్, తిలక్ రోడ్, ఆర్టీసీ కాంప్లెక్స్, హెరిటల్ షెల్టన్, అవరోడ్డు, తాడితోట, శ్యామల థియేటర్ సెంటర్, త్యాగరాయ గానసభ, గోదావరి గట్టు మీదుగా పుష్కర ఘాట్ చేరుకుంటుందని తెలిపారు. హిందూ బంధువులందరూ ఈ బైక్ ర్యాలీలో పాల్గొని, జయప్రదం చేయాలని కంబాల శ్రీనివాసరావు కోరారు. అలాగే శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై కాషాయ జెండాను ఆవిష్కరించాలన్నారు.

## తాళ్ళపూడి తహశీల్దార్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రిల్ 5:**డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుక తాళ్ళపూడి తహశీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహశీల్దార్ భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. తహశీల్దార్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ మహనీయుని బాటలో మనం నడవాలి అని తెలియజేశారు. ఏఎస్ఓ జోడాల వెంకట్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్, జ్యోతిరావ్ పూలే, డా.బి.ఆర్.అంబేద్కర్ వంటి మహనీయులు దేశంలో నెలకొన్న అంటరానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని, జగ్జీవన్ రామ్ వంటి వారు రాజ్యాధికారం ద్వారానే ఇటువంటి వాటిని సమూలంగా నిర్మూలించవచ్చని నమ్మి, ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటూ, ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారని చెప్పారు. ఇందిరాగాంధీ మంత్రివర్గంలో కార్మిక, ఉపాధి కల్పనాశాఖలు లభించాయని, తర్వాత కాలంలో ఆయన రక్షణ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారని అన్నారు. అంతేగాక 1979 జనవరి 24న ఉప ప్రధాన మంత్రిగా పని చేసి, అలుపెరుగని జీవిత మంతా దేశ సేవకు అంకితం చేసి, నవ భారత నిర్మాణంలో నాల్గు దశాబ్దాలు కృషి చేసిన బాబూ జగ్జీవన్ రామ్ పాత్ర మరువలేనిదని కొనియాడారు. అందుకే బాబూజీకి యావద్భారతం నీరాజనం అర్పిస్తుందని, బాబూజీ అని ఆత్మీయంగా పిలుచు కుంటున్నదని, ఆయన జయంతిని జాతీయ సమతా దినోత్సవంగా జరుపుతారు అని జోడాల కొనియాడారు. ఈ కార్యక్రమములో ఆర్.ఐ రామకృష్ణ , వి.ఆర్.ఓ లు, వి.ఆర్.ఏ లు, సర్వేయర్లు పాల్గొని బాబూజీకి నివాళులు అర్పించారు.



## వసతి గృహాలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి





**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 5 :** సాంఘిక సంక్షేమ వసతి గృహాలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక వరహాలయ్యపేటలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల ఆనంద నిలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్, పెద్దాపురం ఎల్ఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో మాట్లాడి వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలు, భోజనం మెనూ వివరాలు, నాణ్యతల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహం విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థునులకు అవసరమైన ఇన్వెర్టర్, ఆర్వో ప్లాంట్, సీసీ కెమెరాలు త్వరితగతిన ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. అనంతరం బాబు జగజ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. శ్రీరమణి, సాంఘిక సంక్షేమ శాఖ ఇన్ ఛార్జి జెడి ఎస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపూడి లో డాక్టర్ బాబు జగ్గిజీవన్ రామ్ విగ్రహావిష్కరణ





● ఘనంగా జయంతి వేడుకలు

**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 5:**మండలంలోని నెల్లిపూడి లో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్గి జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు వైసిపి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు అధ్యక్షుడు తాతపూడి ప్రకాష్ రావు అధ్యక్షతన విగ్రహావిష్కరణ సభ జరిగింది ఈ సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు పలు పార్టీల అధ్యక్షులు ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ చేపట్టారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్గీజీవన్ రామ్ ఈ దేశానికి ఉప ప్రధాని గా అలాగే అనేక మంత్రిత్వ శాఖలకు మంత్రిగా 30 సం. పైగా కొనసాగిన వ్యక్తి అని కొనియాడారు.ఆయన జీవితం లో భారతదేశ కుల అసమానతలను ,సామాజిక అణిచివేత ను ఎదుర్కొన్న వ్యక్తి అని, దేశం లో సామాజిక అభివృద్ధి కి నోచుకొని దళితులకు ఓటు హక్కు కల్పించాలి అని పోరాడి దళితుల పట్ల అగ్రకులాలు చూపిస్తున్న వివక్షతను తిప్పి కొట్టటం లో ప్రముఖ పాత్ర పోషించిన వ్యక్తి అని అన్నారు. భారత రాజ్యంగా నిర్మాణం లో ఆయన ఎనలేని కృషి చేశారని, దేశం లో గల కార్మికుల సంక్షేమం కొరకు, హక్కుల కొరకు అనేక సవరణలు తీసుకొచ్చిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కనక మహాలక్ష్మి ,కోఆప్షన్ సభ్యులు కేవస్ ప్రభాకర్ రావు, టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున, వైసీపీ మండల కమిటీ అధ్యక్షులు అప్పలరాజు, డిసిసిబి మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు ఏసు ,బాబ్జి, టిడిపి నాయకులు భాను ప్రకాష్ ,ఎమ్మార్పీఎస్ నాయకులు అర్జున్, ముసలయ్య, ప్రసాద్ బాబు, సోమరాజు ,భాస్కరరావు, సూరిబాబు, సామ్యూల్, శివ, నాని ,శ్రీను ,కృష్ణ ,అప్పారావు, దేవుళ్ళు ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలి-దోకుబుర్ర భద్రం మాస్టర్



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 5 :**బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని అప్పుడే జాతి కోసం పోరాడిన నేతల కలలు సాకారం అవుతాయని అదే మనం అర్పించే నిజమైన నివాళి అని దోకుబుర్ర భద్రం మాస్టారు పేర్కొన్నారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి కార్యక్రమం దళిత గిరిజన బీసీ ముస్లిం క్రైస్తవ ఐక్య వేదిక అధ్యక్షులు దోకుబుర్ర భద్ర0 మాస్టర్ అధ్యక్షతన ముగ్గపేట ఘాటి సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు.ముందుగా ముగ్గ పేటలో ఉన్న జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత ఊరేగింపుగా వచ్చి గాటి సెంటర్ నందు ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జగజ్జీవన్ రావు,పూలే, కాన్షీరామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ భారత దేశ చరిత్రలో ఏప్రిల్ నెలకు ఒక ప్రత్యేకమైనటువంటి గుర్తింపు ఉందని బడుగు బలహీన వర్గాలకు, బహుజనులకు మేలు చేసిన మహొన్నతులు పుట్టిన నెల అని 5 న బాబు జగ్జీవన్ రామ్ ,11న మహాత్మ జ్యోతిరావు పూలే ,14 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టిన రోజు కార్యక్రమాలు బహుజనలందరూ వేడుకగా జరుపుకునే రోజులని కొనియాడారు.ఆ మహొన్నతుల యొక్క ఆలోచన ఆశయాలను పాటిస్తూ భవిష్యత్తులో బహు జనులందరూ ఏకమై కాన్సిరాం ఏ విధంగా రాజ్యాధికారం తీసుకొచ్చారో వారి బాటలో నడవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ దైవ కృప ఆటో యూనియన్ సభ్యులు.బహుజన నాయకులు ఆవుపాటి ఉమా శంకర్, పెదపూడి కుమార్ ముగ్గ పేట పెద్దలుఏలియా,సోమరాజు అప్పారావు, కృపానందం, నాగేశ్వరరావు, వీరన్న లాజరు,స్వామి,అప్పారావు, జాను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 5 :**రాష్ట్రస్థాయి సీనియర్స్ మెన్ అండ్ ఉమెన్ రగ్బి పోటీలకు ఎంపికైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టు శనివారం స్థానిక కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బి మెన్ అండ్ ఉమెన్ ఎంపికలను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బి అసోసియేషన్ అధ్యక్షులు పాలపర్తి దొరబాబు డిస్టిక్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి శ్రీనివాస్ కుమార్ ఈ ఎంపికలను ప్రారంభించారు ఈ ఎంపికలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నలమూలాల నుండి 50 మంది మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారులు పాల్గొన్నారు 12 మంది మెన్ 8 మంది ఉమెన్స్ ఎంపికయ్యారు వీరు ఈ నెల 14. 15 తేదీలలో అనంతపురం జిల్లా లో జరుగుతున్న రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో మన జిల్లా నుండి పాల్గొంటారు ఈ ఎంపికులకు న్యాయం నిర్ణయాలుగా ఎల్. సతీష్.బి వంశీ. పి లక్ష్మణరావు వ్యవహరించారు

## ఎస్పీ కార్యాలయంలో బాబు బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు



**అల్లవరం, పెన్ పవర్, ఏప్రిల్ 05:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,అమలాపురం లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు, పువ్వులు వేసి గౌరవ వందనం సమర్పించి స్మృతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

జిల్లా ఎస్పీ తో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు ఎస్పి ఏ.వి.ఆర్.పి.బి.ప్రసాద్ సిబ్బందికి బాబు జగ్జీవన్ రామ్ గొప్పతనం గురించి వివరించి మిఠాయిలు అందజేసినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ ఏ.వి.ఆర్.పి.బి.ప్రసాద్ , ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోలోపేతానికి తమ వంతు కృషి చేయాలి.





**-29 విభాగాల అధ్యక్షులతో ముద్రగడ గిరిబాబు.**

**కిర్లంపూడి,పెన్ పవర్,ఏప్రిల్ 5:** మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన పదవులకు న్యాయం చేయడమే కాకుండా, నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోలోపేతానికి తమ వంతు కృషి చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కిర్లంపూడి ముద్రగడ నివాసంలో నియోజకవర్గంలో ఇటీవల నూతనంగా నియమితులైన 29 విభాగాల అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ పార్టీకి కష్టపడి పనిచేసి రానున్న ఎన్నికల్లో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ముద్రగడ



గిరిబాబును 29 విభాగాల అధ్యక్షులు ఘనంగా సన్మానించారు. నూతనంగా నియమితులైన 29 విభాగాల అధ్యక్షులకు గిరిబాబు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

## పశువుల నీటి తొట్టె నిర్మాణానికి శంకుస్థాపన.



**కిర్లంపూడి, పెన్ పవర్,ఏప్రియల్5:**వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామంలో ఉన్న పశువులు నీటి ఎద్దడి తట్టుకునే విధంగా పశువుల నీటి తొట్టె నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ మందేటి వీరలక్ష్మి పెద్దిరాజు అన్నారు. మండలంలో ఎస్ తిమ్మాపురం గ్రామ శివారున శనివారం పశువుల నీటి తొట్టి నిర్మాణానికి సర్పంచ్ మందేటి వీరలక్ష్మి శంకుస్థాపన చేసారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో సుమారు 33 వేల రూపాయలుతో పశువుల నీటి తొట్టి నిర్మాణం చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు నామసాని తాసు, కానూరి కాసులు, సోము నారాయణరావు, మందేటి ముంగర్లయ్య ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 5:** జగ్గంపేట హరిజనపేటలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు హరిజన పేట పెద్దలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొత్తపల్లి సంజీవరావు మాట్లాడుతూ అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో హరిజన పేట వాసులు కొత్తపల్లి చిట్టిబాబు, కొత్తపల్లి వివేక్, వేమగిరి బుజ్జి, కొత్తపల్లి పెద్దోడు, పల్లపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతికి 10 వేలు విరాళం ఇచ్చిన పద్ధం వెంకటకృష్ణ



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఏప్రిల్ 5 :**భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కి పద్దం వెంకటకృష్ణ పదివేల రూపాయలు విరాళం శనివారం ఇచ్చినట్లు అంబేద్కర్ యూత్ సభ్యులు తెలిపారు. అంబేద్కర్ జయంతిని ఘనంగా చేయాలని ఉద్దేశంతో ఇచ్చినట్లు పద్మ వెంకటకృష్ణ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని ఆయన అన్నారు .అంబేద్కర్ జయంతి విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొంతు వెంకటేశ్వరరావు, మానుకొండ మాధవ్, చేబత్తుల అరుణ్, సిద్దేశి సంతోష్, దాసరి అనిల్, బొంతు వాసు, దాసరి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శులకు ఘన సన్మానం





**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 5:**మండలంలోని సూరంపాలెం, గంగవరం కార్యదర్శులుగా పనిచేస్తూ ఇతర జిల్లాలకు బదిలీ అయిన అజయ్ ,కృష్ణ స్వామీ లను శనివారం ఆయా పంచాయతీల సర్పంచులు ఘనంగా సన్మానించారు.

సూరంపాలెం పంచాయతీ కార్యాలయంలో జరిగిన వీడ్కోలు సభలో సూరంపాలెం సర్పంచ్ శివ దొర, కొత్తాడ సర్పంచి కామరాజు దొర కార్యదర్శి అజయ్ ను ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. అలాగే గంగవరం సచివాలయం లో సర్పంచ్ కలుముల అక్కమ్మ ,ఉప సర్పంచ్ పరద వెంకటేశ్వరరావు మాజీ కో ఆప్షన్ సభ్యులు చిన్నారావు లు బదిలీ అయిన కార్యదర్శి కృష్ణస్వామి ,పదోన్నతి పొందిన రామ లత, రెహనా సుల్తాన్ లను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.

## చెరువులా మారిన జగ్గంపేట సుభాష్ వీధి



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 5:** నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో సుభాష్ వీధి చెరువు మాదిరి తయారయింది. శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి వర్షపు నీరు పారే మార్గం లేక ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయింది. దీంతో ఆ వీధి వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వినాయకుని ఆలయం వద్ద నుంచి లోపల వీధిలోకి వెళ్లేందుకు వీల్లేకుండా పోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యపై గత ఆరేడు సంవత్సరాలుగా స్థానిక నాయకులు, అధికారులకు చెప్తున్నా పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు. ఈ సమస్య ఎప్పటికీ పరిష్కరిస్తారని తమకు ఈ బాధ ఎప్పుడు తప్పుతుందోనని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు, నాయకులు స్పందించి ఈ సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడు : పద్మ రావు

**జగన్నాథపురంలో ఘనంగా జయంతి వేడుకలు**

**పెనుమంట్ర (పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్ 5:** బాబు జగజ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శప్రాయుడు అని బిజెపి పాలకొల్లు నియోజకవర్గ కన్వీనర్, జిల్లా కార్యదర్శి యర్రంశెట్టి పద్మారావు అన్నారు.జగన్నాథపురంలో శనివారం భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త శ్రీ బాబు జగజీవన్ రావ్ జయంతి సందర్భంగా పోడూరు మండలం జగన్నాథపురంలో జరిగిన కార్యక్రమానికి పాలకొల్లు నియోజకవర్గ కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాలు వేసిన వాళ్ళు నేర్పించారు.పోడూరు మండల అధ్యక్షులు చింతపల్లి రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహనీయుల ఆశయాలే మనకు మార్గదర్శకం

- అంబేద్కర్,జగజ్జీవన్ రాం విగ్రహాల ఆవిష్కరణలో ఎమ్మెల్యే...

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 05:**దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల ఆశయాలే మనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం బాబూ జగజ్జీవన్ రాం 118వ జయంతి వేడుకల్లో భాగంగా ఆలమూరు మండలంలోని మడికి గ్రామంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్,భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రాం విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి దిశానిర్దేశం చేసిన నాయకుడు అంబేద్కర్ అలాగే బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జగజ్జీవన్ రాం అని ఆయన కొనియాడారు.విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.నాడు వారు చేసిన పోరాట,త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న జీవితమని పేర్కొన్నారు.దేశం కోసం ఆ మహనీయులు చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ వారి ఆశయాల కోసం మనందరం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు.



**కిర్లంపూడి,పెన్ పవర్,ఏప్రియల్ 5 :** వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు కిర్లంపూడి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్,ఎన్. వి. రమణ తెలిపారు ఆయన తెలిపిన వివరాలు ప్రకారం కాకినాడ శ్రీ రామ్ నగర్ కు చెందిన ఒసే వీరాంజనేయులు 5 సంవత్సరాల క్రితం కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన కసిరెడ్డి శివ రామకృష్ణ కుమార్తె ధనలక్ష్మితో వివాహం చేసుకున్నాడు. వాళ్లకు ఒక కుమారుడు ఉన్నాడు. గత కొంతకాలంగా వీరాంజనేయులు అతని భార్య గనిలక్ష్మి గొడవలు పడుతున్నారు. ఈ నెల 4 న అత్త గారి ఇంటి వద్ద ఉన్న భార్యను కాపురానికి రమ్మని అడగగా తాను రానని చెప్పడంతో గొడవ స్థానిక పెద్దల వద్ద పెట్టారు. అక్కడ కుడా సమస్య పరిష్కారం కాక పోవడంతో వీరాంజనేయులు అచ్చట నుండి వెళ్లి పోయి కాకినాడ తన ఇంటికి వెళ్లకుండా, కనపడకుండా పోవడంతో తల్లి ఓసి రాజేశ్వరి కిర్లంపూడి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. దీంతో ఆమె ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్ సి, ఎన్ వి. రమణ తెలిపారు.

## జేఎన్టీయూకె లో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 5 :**జెఎన్టియుకె శనివారం విసి కాన్ఫరెన్స్ హాలు నందు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్.ప్రసాద్, రెక్టార్ ప్రొ. కెవి. రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, ఓఎస్టి ప్రొ.డి.కోటేశ్వరరావు,డైరెక్టర్లు, యుసిఇకె ప్రిన్సిపాల్, విభాగాధిపతులు,టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది డాక్టర్ బాబు జగజ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.జెఎన్టియుకె ఎస్సీ,ఎస్టీ సెల్ లైజన్ ఆఫీసర్ శ్రీ ఎం.కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ దేశానికి, సమాజానికి,దేశ స్వాతంత్ర్య సాధనకు చేసిన సేవలు గురించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్కె.ప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత విద్యావంతునిగా, కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి దశ, దిశ నిర్దేశించిన మహనీయుడన్నారు. బాబూజీగా పేరొందిన డా.బాబూ జగజ్జీవన్ రామ్ భారత ప్రభుత్వంలో ఉప ప్రధానిగా,కార్మిక శాఖామంత్రి,టెలికమ్యూనికేషన్స్, రక్షణ శాఖతో సహా ఎన్నో ముఖ్యమైన శాఖలకు కేంద్రమంత్రిగా విశేష సేవలందించారన్నారు.కేంద్ర వ్యవసాయ శాఖామంత్రిగా రెండుసార్లు తన పదవీకాలంలో హరిత విప్లవం,భారత వ్యవసాయం ఆధునీకరణకు చేసిన కృషి ఇప్పటికీ గుర్తిండిపోతుందని,ముఖ్యంగా 1974 ఆహార సంక్షోభం సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు.నిమ్న వర్గాల అభ్యున్నతికి విశేషంగా పాటుపడిన జగజ్జీవన్మ్ సేవలు చిరస్మరణీయమన్నారు. స్వాతంత్ర్య సమరయోధునిగా సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపడానికి గాంధేయ మార్గంలో ఆయన పోరాడిన తీరు కొనియాడదగినదన్నారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొ.డి.కోటేశ్వరరావు కార్యక్రమానికి వందన సమర్పణ గావించగా డైరెక్టర్లు, యుసిఇకె ప్రిన్సిపాల్, మాజీ ఉపకులపతులు, విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో ఘనంగా బాబుజగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 5:** స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తొలిత బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం బిజెపి నియోజకవర్గ నాయకుడు పైల సుభాష్ చంద్రబోస్, అధికారుల న్యూస్ ఛానల్ ఎండి అధికార్ లు మాట్లాడుతూ

స్వాతంత్ర సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, మాజీ భారతదేశ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ 1908 లో జన్మించి, భారత స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని భారత రాష్ట్ర ఉప ప్రధానిగా అన్ని వర్గాల ప్రజలకు విశేష సేవలు అందించి అశేష జనాదరణ పొందిన నాయకుడిగా పేరుగాంచారంటే అది కేవలం చదువు వల్లే సాధ్యమని వారన్నారు, ఈనాటి యువతరం ఆయన చరిత్రను అవగతం చేసుకొని రానున్న తరాలు సరైన దిక్సూచి కావాలి అన్నారు. తరతరాలు చదువు పట్ల శ్రద్ధ వహించి తాము రాణించే రంగాలలో ముందుకెళ్లాలని భావితరాలకు బాటలుగా మారాలని అన్నారు అనంతరం స్వీట్లు పంచిపెట్టి బాబు జగజ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో 11వ వార్డుకు సంబంధించిన దళిత యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ధర్మ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరలు, దుప్పట్లు, బియ్యం ప్యాకెట్ల పంపిణీ**



**పెనుమంట్ర, (పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్ -5:**పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో శనివారం బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్లో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి కుటమి నాయకులు, దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు. సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయ సెంటర్లో బాబు జగజ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు మంత్రి రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల ఖబర్ది, జనసేన జిల్లా కోఆర్డినేటర్ తులా రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మహిళలు, దివ్యాంగులకు చీరలు, దుప్పట్లు, బియ్యం ప్యాకెట్టు లను మంత్రి రామానాయుడు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ బాబు జగజ్జివన్ రామ్ ఆశయాల బాటలో నేటి తరంతోపాటు భవిష్యత్ తరాలు నడవాలన్నారు. దేశ ఉప ప్రధానిగా, పలు మంత్రిత్వ శాఖలో పనిచేసిన బాబు బాబు జగజీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధులే కాదు గొప్ప సంఘసంస్కర్తని మంచి రామానాయుడు ప్రశంసించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలోనే దళితుల అభివృద్ధి సంక్షేమం కోసం ఎస్సీ ఎస్టీ కమిషనర్ ఏర్పాటు చేసి 28 జీవోలను తీసుకువచ్చారన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఎస్సీల అభివృద్ధి సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటుతోపాటు లోక్సభ స్పీకర్ గా జిఎంసీ బాలయోగి, శాసనసభ స్పీకర్ గా ప్రతిభా భారతి దళిత వర్గాలకు అవకాశం కల్పించింది చంద్రబాబు అని గుర్తు చేశారు.పాలకొల్లులో గత టిడిపి ప్రభుత్వంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనాన్ని సుందరవణంగా నిర్మిస్తే గత వైసిపి ఐదేళ్లలో కనీసం రంగులు కూడా నోచుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు పెచ్చెటి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ది, తులా రామలింగేశ్వరరావు, పసుపులేటి రాజేష్ ఖన్నా, పసుపులేటి చిన్న, ప్రభాకర్, కుందుర్తి సురేష్, కొండేటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## తన భర్త రామకృష్ణ ఆచూకీ తెలియలేదంటూ రోధిస్తున్న గిరిజన మహిళ.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 5:** గత 20 రోజుల క్రితం తన భర్త సింబోతుల రామకృష్ణ ఫారెస్ట్ అధికారులు తీసుకువెళ్లిపోయారని, ఇప్పటివరకు తన ఆచూకీ తెలియ రాలేదని ఏలేశ్వరం మండలం మర్రి వీడు పంచాయితీ, పరిమితడక గ్రామానికి చెందిన సింబోతుల లక్ష్మీపార్వతి మీడియా ముందు శనివారం బోరున వెలపించింది. ఈ సందర్భంగా ఆమె మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం, లక్ష్మీపార్వతి అనే గిరిజన మహిళ తన భర్త ఆచూకీ తెలియడం లేదంటూ ఆవేదన చెందుతుంది. ఫారెస్ట్ అధికారులు తీసుకువెళ్లిన తన భర్త ఏమయ్యాడో అని సురక్షితంగా ఉన్నాడో లేదో అని ఆందోళన మరో ప్రక్క వేధిస్తుంది. నీ భర్త ఆచూకీ చెప్పమంటూ పోలీసులు చీటికిమాటికి మమ్మల్ని అడగడం ఇబ్బందులకు గురిచేస్తుంది అని లక్ష్మీపార్వతి కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది. గత 20 రోజుల క్రితం తన భర్త ఎండు పుల్లలు నరికాడంటూ రాజవొమ్మంగి రేంజ్ ఫారెస్ట్ అధికారులు పట్టుకొని తీసుకువెళ్లారు. ప్రతిరోజు ఆఫీస్ చుట్టూ తిప్పుతూ కంప్లైంట్ లో ఓ వ్యక్తి పేరును చెప్పి ఫిర్యాదు చేస్తే రామకృష్ణను వదిలేస్తామంటూ ఇబ్బందులకు గురి చేశారు. ఈ నేపథ్యంలో గత నెల 26వ తేదీన ఇదే విషయమై రాజవొమ్మంగి ఫారెస్ట్ ఆఫీస్ కి వెళ్ళిన తన భర్త తిరిగి రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించానని ఆమె తెలిపారు. అదే రోజు సాయంత్రం ఇంకా ఫారెస్ట్ అధికారులు ఏలేశ్వరం మండలం మర్రివీడు పంచాయతీ పరిమితడక గ్రామంలో తన నివాసానికి వచ్చి పేపర్లపై సంతకాలు పెడితే నీ భర్తను వదిలేస్తామంటూ చెప్పి వెళ్లిపోయారు. అర్ధరాత్రి దాటిన ఎంతసేపటికి తన భర్త ఇంటికి రాకపోవడంతో లక్ష్మి పార్వతి ఏలేశ్వరం పోలీసులను ఆశ్రయించింది. మరుసటి రోజున రసీదు ఇచ్చిన పోలీసు వారు ఈనెల4 శుక్రవారం మర్రివీడు గ్రామపంచాయతీ పరిమితడక, పలు గిరిజన గ్రామాల్లో తన భర్త రామకృష్ణ ఆచూకీ తెలిపిన వారికి పదివేల రూపాయలు పారితోషకం ఇస్తామని కరపత్రాలు ముద్రించి ప్రచారం చేశారు. ఇదే కోవలో తన నివాసానికి వచ్చి నీ భర్త ఆచూకీ తెలిస్తే చెప్పమంటూ పదేపదే తన్ను ప్రశ్నించారని లక్ష్మీపార్వతి ఆవేదన చెందింది. నా భర్త ఏమయ్యాడో అంటూ ఆమె విలపిస్తుంది. కచ్చితంగా ఫారెస్ట్ అధికారులే నా భర్తను దాచిపెట్టి తమకు అవసరమైన కాగితాలపై సంతకాలు చేయించుకోవాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపిస్తుంది.





పత్రికా ప్రకటన

పైనతెలిపినఫోటోలోనివ్యక్తిపేరుసింబోతుల రామకృష్ణ, తండ్రి వెంకన్న, వయసు సుమారు 43 సం లు, కులం కొండదొర, పరిమితడక గ్రామం, మర్రివీడు పంచాయతీ, ఏలేశ్వరం మండలం అను అసామి 26.03.2025 వ తేదీన రాజవొమ్మంగి గ్రామం వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదు మరియు అప్పటి నుంచి కనబడుటలేదు. ఇతని ఆచూకీ తెలిపిన వారికి 10000/- పారితోషికం ఇవ్వబడును. వివరాలు తెలిపిన వ్యక్తుల వివరాలు గోప్యంగా వుంచబడును. ఆచూకీతెలిసినవారుఈదిగువఫోన్నెంబర్లకుతెలియపరచగలరు.

| | |
|---|---|
| ఎస్. రామలింగేశ్వరరావు<br>సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్<br>ఏలేశ్వరం పోలీసు స్టేషన్<br>కాకినాడ జిల్లా<br>ఫోన్ నం. 9440904835 | బి. సూర్య అప్పారావు<br>ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్<br>ప్రత్తిపాడు సర్కిల్<br>కాకినాడ జిల్లా<br>ఫోన్ నం. 9440796530 |

## సత్యవరం పాఠశాల శత వసంతాల వేడుక






**పెనుమంట్ర, పెన్ పవర్, ఏప్రిల్ 05:** బాల్య విద్యతోనే మెరుగైన ప్రపంచం రూప కల్పన కు దారి చూపుతుందని సత్యవరం గ్రామ సర్పంచి ఏడునూతుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని సత్యవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల శత వసంతాల వేడుక సభకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రాథమిక విద్య తో విద్యార్థులు ప్రతిబా వంతులు అవ్వడానికి అవకాశం ఉంటుందని అన్నారు. పాఠశాల 1924లో ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు స్థలం ఇచ్చిన నల్లమిల్లి కుటుంబానికి, 2002లో ప్రాథమికోన్నత పాఠశాలగా మారడానికి స్థలం ఇచ్చిన మల్లిడి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ ప్రధానోపాధ్యాయులు బోళ్లజి సత్యనారాయణ, కోసూరి సత్యనారాయణ రాజు, వై. అశోక్ కుమార్, పాలా ప్రసాద్, ఎంవి హెచ్.సుబ్రహ్మణ్యం, నమ్మి కనక నాగేశ్వరరావు, జోస్యుల వెంకట్రావు తదితరులకు ఉత్సవ కమిటీ తరుపున ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి నల్లిమిల్లి వివేకానంద రెడ్డి, మాజీ నీటి సంఘం ఛైర్మన్ మల్లిడి వెంకట రెడ్డి, ఎంపిటిసి గెడ్డం ఈశ్వరుడు, ఎస్ఎంసి ఛైర్మన్ బాలం శ్రీనివాస్,గ్రామ నాయకులు దొంగ శ్రీను, గుళ్ళపల్లి శ్రీను, డి. వేణు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగజీవన్ రామ్.

-మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం.



**కిర్లంపూడి,పెన్ పవర్, ఏప్రియల్ 5:** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబూ జగజ్జీవన్ రామ్ అని, సుదీర్ఘ కాలం పాటు పార్లమెంటు సభ్యునిగా, కేంద్ర మంత్రిగా, ఆయన దేశానికి అందించిన సేవలు మరువ లేనివని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన కిర్లంపూడి ముద్రగడ నివాసంలో ముద్రగడతోపాటు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు లు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం నివాళులర్పించారు. అటువంటి మహనీయున్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గౌతు స్వామి, శిడగం వెంకటేశ్వరరావు, చింతకాయల సత్యనారాయణ, నరాల శ్రీను, రామిశెట్టి నాని, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి విగ్రహానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్...



**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రిల్ 05:** అడ్డతీగల మండలం మట్లపాడు గ్రామంలో ఎమ్మెల్సీ అనంత. ఉదయ భాస్కర్ , వైసిపిమాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ,రాములవారి గుడికి ఆర్థిక సహాయం చేసినారు. శనివారం మట్లపాడు గ్రామస్తులతో కలిసి రాములవారు మరియు ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరయ్యారు . అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు, వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు భక్తులు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో అడ్డతీగల ఎంపీపీ రాఘవ , జే సిఎస్ ఇంచార్జ్ నక్క. మోహన్ , కొత్తపాలెం సర్పంచ్ రామిరెడ్డి , తీరండి.సాయి , బిరద. సత్తిబాబు , బిరద.రమణ ,కారు. రాంబాబు , తిరండి. వీరబాబు ,ఉల్లి. రమణ , కర్రి రమణ ,దాడిశెట్టి. ఈశ్వరరావు ,గంజి .రాజ ,గంజి. రమణ , పిచ్చుకల. రాజబు ,తిమ్మాపురం గంగ , డెప్రో. వెంకన్న మరియు వైసీపీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ను చుట్టేస్తున్న కేసులు

**విజయవాడ, ఏప్రిల్ 5, పెన్ పవర్:**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గతంలో జరిగిన హత్య కేసులు మెడకు చుట్టుకునేలా ఉన్నాయి. ఒకవైపు పరిటాల సునీత తన భర్త పరిటాల రవి హత్యకు కారణం జగన్ అని ఆరోపించడం సంచలనం కలిగించింది. రెండు దశాబ్దాల క్రితం జరిగిన హత్య కేసులో జగన్ ప్రమేయం ఉందని ఆమె చెబుతూ హంతకులకు జగన్ ప్రోద్బలం ఉందని పరిటాల సునీత తెలిపారు. జగన్ సహకారంతోనే తన భర్త పరిటాల రవి హత్య జరిగిందన్న ఆరోపణలతో ఫ్యాన్ పార్టీ కొంత ఉక్కపోతకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరిటాల రవి 2005లో హత్యకు గురయితే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంటే 2025 లో పరిటాల సునీత జగన్ ప్రమేయం ఉందని ఆరోపించడం ఏంటని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.. పరిటాల రవి హత్య జరిగిన సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ఈ హత్యపై నాడు సీబీఐ విచారణకు కూడా ఆదేశించడానికి సిద్ధమయ్యారని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. హత్యపై తర్వాత అనేక ప్రభుత్వాలు మారాయని, వారు విచారణ జరిపినా అసలు నిజం వెలుగు చూసి ఉండేదని చెబుతున్నారు. కానీ రెండు దశాబ్దాల తర్వాత ఇలాంటి ఆరోపణలు చేయడం కేవలం రాజకీయ ప్రేరేపితమైనవని కొట్టిపారేస్తున్నారు. అయితే సునీత చేసిన వ్యాఖ్యలు కొంత జగన్ తోపాటు పార్టీని కూడా ఇబ్బందిపెట్టేవే. ఇప్పటికీ పరిటాలకు వీరాభిమానులున్నారు. ముఖ్యంగా రాయలసీమలో రవి ప్రభావం అనేక నియోజకవర్గాల్లో ప్రభావం చూపే అవకాశముంది. మరోవైపు వైఎస్ వివేకానందరెడ్డి హత్య పై కూడా స్వయంగా సోదరి వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. జగన్ పేరు ప్రస్తావించకపోయినప్పటికీ అవినాష్ రెడ్డిని దోషిగా చూపుతూ ఆమె ఇచ్చిన ప్రకటనలు పార్టీకి ఇబ్బంది కలిగించేలా కనిపిస్తున్నాయి. వైఎస్ వివేకా మర్డర్ జరిగి కూడా ఆరేళ్లుదాటిపోయింది. సీబీఐ విచారణ కూడా చేపట్టింది. అయినా ఇంత వరకూ హత్యకు జరిగిన కారణాలను ఎవరూ గుర్తించలేకపోయారు. ఈ కేసులో కొందరు నిందితులు అరెస్టయినప్పటికీ, అన్నీ వేళ్లూ జగన్ నివాసం వైపు చూపుతున్నాయి. అవినాష్ రెడ్డిని జగన్ రక్షించడం వల్లనే కేసుల నుంచి తప్పించుకోగలిగారని వైఎస్ షర్మిల పరోక్షంగా విమర్శలను ఎక్కుపెట్టడం



చర్చనీయాంశమైంది. అవినాష్ రెడ్డి కారణంగా సునీతకు ఆమె పిల్లల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోవడంతో పాటు దర్యాప్తు అధికారులను కూడా బెదిరించడం అవినాష్ రెడ్డి కే చెల్లుతుందని, అయినా అవినాష్ రెడ్డి బెయిల్ పై బయట తిరుగుతున్నారని వైఎస్ షర్మిల అంటున్నారు. పేరుకు అవినాష్ రెడ్డి పేరును ప్రస్తావించినా పరోక్షంగా జగన్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ వివేకా హత్య కేసులో జగన్ ను ప్రజల ముందు దోషిగా పెట్టే ప్రయత్నం షర్మిల చేస్తుందని ఇట్టే అనుకోవాలి. ఇప్పుడు ఈ రెండు హత్య కేసులు జగన్ ను చుట్టుముట్టాయని చెప్పాలి. వేర్వేరు హత్య కేసులయినా జగన్ కు రాజకీయంగా కొంత ఇబ్బందికరమైన వాతావరణం అనే చెప్పాలి.

**షర్మిల తీవ్ర విమర్శలు**

వైఎస్ జగన్ పై సోదరి షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. సరస్వతి పవర్ షేర్ల అవగాహన ఒప్పందంపై స్వయంగా సంతకం చేసిన జగన్ ఇప్పటి వరకూ ఆస్తి ఇవ్వలేదని అన్నారు. తల్లి విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చారని, ఇన్నిన షేర్లు మళ్లీ తనకే కావాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించి జగన్ తల్లిని కూడా మోసం చేశారని మండిపడ్డారు. స్వయంగా తల్లిని మోసం చేసిన కొడుకుగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్న షర్మిల తల్లిపై కేసు వేసిన కుమారుడిగా, మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మామగా ఆయన హిస్టరీలో మిగిలిపోతారని అన్నారు. జగన్ కు ఎంత మేరకు విశ్వసనీయత ఉందో తెలుసుకోవాలని వైసీపీ నేతలకు షర్మిల కోరారు. జగన్ నమ్మదగిన నేత కాదని షర్మిల పేర్కొన్నారు.

# 19న అవిశ్వాస తీర్మానం

**విశాఖపట్టణం, ఏప్రిల్ 5, పెన్ పవర్:**
విశాఖ రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. అవిశ్వాస తీర్మాన రాజకీయం అనేక మలుపులు తిరుగుతోంది. ఇప్పటివరకు ఒక ఎత్తు.. ఇకనుంచి మరో ఎత్తు అన్నట్టు పరిస్థితి ఉంది. అవిశ్వాస తీర్మానం గెలిచేందుకు అవసరమైన వ్యూహాన్ని టిడిపి కూటమి అనుసరిస్తుంది. అవిశ్వాసాన్ని ఎదుర్కొనేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధపడుతోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలు హాట్ టాపిక్ గా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందు జాగ్రత్త చర్యగా తమ కార్పొరేటర్ లను సేఫ్ జోన్ లోకి పంపింది. బెంగళూరు శిబిరానికి తరలించినట్లు తెలుస్తోంది. మరోవైపు జనసేన సైతం తాజాగా జాగ్రత్తలు పడినట్లు సమాచారం. టిడిపి సైతం తమ కార్పొరేటర్ లను ఏకంగా దేశం దాటించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం సాగుతోందిగ్రేటర్ విశాఖలో 98 డివిజన్లు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 58 చోట్ల విజయం సాధించి గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. 29 స్థానాలతో ద్వితీయ స్థానంలో నిలిచింది తెలుగుదేశం పార్టీ. జనసేన నుంచి ముగ్గురు గెలిచారు. వామపక్షాలతో పాటు బిజెపి ఒక్కో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఓ అయిదు చోట్ల ఇండిపెండెంట్ ల సైతం గెలుపొందారు. అయితే ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన

తర్వాత చాలామంది కార్పొరేటర్లు గుడ్ బై చెప్పారు. టిడిపి తో పాటు జనసేనలో చేరిపోయారు. దీంతో ఆ పార్టీ బలం తగ్గింది. అదే సమయంలో జనసేన బలం 11 కు పెరిగింది. ఓ పదిమంది వరకు తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు. మరో 12 మంది వరకు ఎక్స్ ఆఫీసుయో సభ్యులు ఉన్నారు. దీంతో సునాయాసంగా గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకోవచ్చని భావిస్తోంది టిడిపి. ఈ నెల 19న జీవీఎంసీలో మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెడతారని తెలుస్తోంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. కూటమికి సరిపడినంత బలం లేదని వైసీపీ చెబుతోంది. తమ పార్టీ కార్పొరేటర్లు తమ శిబిరంలోనే ఉన్నారని చెప్పుకొస్తోంది. అయితే నాలుగు దశాబ్దాల తర్వాత మేయర్ పీఠం టిడిపికి వస్తుండడంతో ఆ పార్టీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. రెండు రోజుల కిందట ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటనకు వచ్చారు నారా లోకేష్. ఆ సమయంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. అందుకే టిడిపి నేతలు ఒక వ్యూహం ప్రకారం వైయస్సార్ కాంగ్రెస్ కార్పొరేటర్ లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇంతవరకు జనసేనకు ఉన్న కార్పొరేటర్ల బలం 11. జనసేన ఇంతవరకు వారిని ఎటువంటి శిబిరాలకు తరలించలేదు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల

నేపథ్యంలో డిప్యూటీ మేయర్ పదవిని జనసేన కోరుతున్నట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఇద్దరు డిప్యూటీ మేయర్లు ఉన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా జనసేన కొత్త షరతు పెడుతోంది. మేయర్ పదవి టిడిపి తీసుకుంటే.. ఏకైక డిప్యూటీ మేయర్ పదవిని తమకు విడిచి పెట్టాలని జనసేన డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇదే విషయంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా మాట్లాడారు. డిప్యూటీ మేయర్ పోస్ట్ కోసం ఆ రెండు పార్టీల మధ్య గొడవ జరుగుతోందని చెప్పుకొచ్చారు. విశాఖ మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్ పోస్టులను సైతం తామే పదిలం చేసుకుంటామని.. అవిశ్వాస తీర్మానాన్ని ఓడించి తీరుతామని ఆయన నమ్మకంగా చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# స్టీల్ ప్లాంట్ నుంచి 3,823 ఉద్యోగులు తొలగింపు

## సమ్మెకు సిద్ధమౌతున్న కార్మిక సంఘాలు

**విశాఖపట్టణం, ఏప్రిల్ 5, పెన్ పవర్:**
వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు విషయంలో యాజమాన్యం వెనక్కి తగ్గడం లేదు. దశలవారీగా తొలగిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు దశల్లో 2,603 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. ఇప్పటకే 1,223 మంది పర్మినెంట్ ఉద్యోగులు వీఆర్ఎస్ తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ –ఆర్ఐఎన్ఎల్) ప్రైవేటీకరణ పనులు చకచక జరుగుతున్నాయి. ఒకపక్క అధికార టీడీపీ నేతలు ప్రైవేటీకరణ కాదని చెబుతున్నారు. కానీ మరోవైపు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో చోటు చేసుకున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అనుకూల విధానాలు అమలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు జరుగుతోంది. పర్మినెంట్ ఉద్యోగులను వీఆర్ఎస్ ద్వారా ఇంటికి పంపించే చర్యలు చేపడుతున్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో మూడు నెలలకు 1,400 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించాలని, అలా ఏడాదికి 5,600 మంది ఉద్యోగులను తొలగించాలని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగానే గతంలో 1,100 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించగా, తాజాగా మరో 1,503 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇంటికి పంపారు. మరో 440 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెన్యూవల్ చేయకుండా బయట ఉంచారు. వారిని విధుల్లోకి తీసుకోవాలని రీజినల్ లేబర్ కమిషనర్ వద్ద చర్చలు కొనసాగుతున్నాయి. ఉక్కు మంత్రిత్వ శాఖ నుంచి యాజమాన్యంపై రోజు రోజుకు పెరుగుతున్న ఒత్తిడి కారణంగా.. ప్రతిరోజూ వందల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగిస్తున్నారు. మొదటిలో మెడికల్ ఫిట్‌నెస్ లేనివారిని, 55 ఏళ్ల పైబడినవారిని తొలగించాలని యాజమాన్యం




నిర్ణయించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. స్టీల్‌ప్లాంట్‌లో దాదాపు 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, దాదాపు 10,000 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఇప్పటి వరకు 2,603 మందిని తొలగించారు. పర్మినెంట్ ఉద్యోగుల్లో 1,223 మంది వీఆర్ఎస్ తీసుకున్నారు. ఇలా దశలవారీగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, పర్మినెంట్ ఉద్యోగులు సంఖ్యను తగ్గిస్తున్నారు. ఉద్యోగుల సంఖ్య తగ్గుదల స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం చూపుతుందని, ఇప్పటికే సెయిల్‌తో పోల్చితే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. ఇప్పుడు ఉద్యోగులను తగ్గించడంతో మరింత నష్టం వాటిల్లుతుందని అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె సైరన్ మోగింది. ఈనెల 16 నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగుతున్నారు. మొత్తం 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లనున్నట్లు అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నిర్ణయం తీసుకుంది. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం దిగొచ్చే వరకు సమ్మె చేపట్టాలని నిర్ణయించింది. సమ్మెకు ముందుగా శనివారం కూర్మన్నపాలెంలో భారీ రాస్తారోకో చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7న రీజనల్ లేబర్ కమిషనర్‌తో మరోసారి చర్చలు జరపాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. అనంతరం సమ్మెలోకి కాంట్రాక్ట్ ఉద్యోగులు వెళ్లనున్నారు

## ట్రంప్ దెబ్బకు రొయ్యలు ఫట్



**ఏలూరు, ఏప్రిల్ 5, పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. అమెరికాకు మనదేశం నుంచి కొన్ని కోట్ల రూపాయల సముద్ర ఆహారం ఎగుమతి అవుతుంది. ట్రంప్ వీటిపై కూడా 27.83 శాతం సుంకాలు అమలు చేసే అవకాశం ఉంది. దీంతో అమెరికాలో రొయ్యల ధర పెరుగుతుంది. మనదేశం నుంచి వాటి ఎగుమతులు తగ్గే అవకాశం ఉండడంతో ఇక్కడ రొయ్యల ధరలు తగ్గుతాయి. దీంతో రొయ్యల వ్యాపారంలో ఉన్న వారి ఆదాయం తగ్గుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో దీని ప్రభావం అప్పుడే పడింది.
ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లాలో కిలో రొయ్యల ధర రూ.40కి దిగజారింది. మనదేశం నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యే మాంస ఉత్పత్తుల్లో రొయ్యలు మూడవ స్థానంలో ఉన్నాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి అత్యధికంగా 1.20 లక్షల ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్నారు. ఇక్కడ ప్రతి ఏడాది 4 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుంది. అందులో ఏకంగా, 3.5 లక్షల టన్నులు విదేశాలకు ఎగుమతి చేస్తారు. అమెరికా ప్రతీకార సుంకాలు విధించడంతో దీనిపై తీవ్ర ప్రభావం పడింది. బుధవారం 100 కౌంట్ రొయ్య ధర కిలో రూ.240. ఆ మరుసటి రోజే రూ.200కి పడిపోయింది. మామూలుగా 40, 30, 20 కౌంట్లు ఉండే రొయ్యలనే యూఎస్‌కు పంపుతారు. ట్రంప్ విధించిన సుంకాలను వంకలుగా చూపిస్తూ వాటిపై గరిష్ఠంగా కిలోకు రూ.30–40 వరకు తగ్గించడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు

# బెయిల్ ప్రదక్షిణలు...

**విజయవాడ, ఏప్రిల్ 5, పెన్ పవర్:** ఏపీలో వైసీపీ నేతలకు అరెస్ట్ భయం పట్టుకుందా.. ఒక్కో శాఖలో జరిగిన తప్పులను తోడుతున్నారా.. తాజాగా లిక్కర్ స్కామ్ అలిగేషన్స్ పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఇదే కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి, కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. దీంతో సీఐడీ విచారణ వేగవంతం చేస్తుందనే ప్రచారం ఊపందుకుంది. ఇటు మరో మాజీ మంత్రి కాకాణి సైతం పోలీసులకు చిక్కకుండా దోబూచులాడుతున్నారట. ఏపీలో వైసీపీ నేతలను అరెస్ట్ భయం వెంటాడుతోందనే టాక్ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను వెతికే పనిలో పడింది కూటమి సర్కార్. ఏ నాయకుడు ఏ చిన్న తప్పు చేసినట్టు ఆధారం దొరికినా వదిలిపెట్టడం లేదు. కూపీలాగి జైల్లో కూర్చోబెడుతోంది. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ నుంచి మొన్న పోసాని కృష్ణమురళి వరకు ఇదే తంతూ జరిగింది. తాజాగా ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ మళ్లీ తెరపైకి వచ్చింది. ఏపీలో వైసీపీ హయాంలో ఎక్సైజ్ శాఖలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని కూటమి సర్కార్ మొదటి నుంచి చెప్పుకుంటూ వస్తోంది. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేసిందని ఆరోపిస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో రకరకాల మద్యం బ్రాండ్లు తెచ్చి వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని లెక్కలు బయటపెడుతోంది. అయితే మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఉచ్చు బిగుసుకునేలా ఉందనే ప్రచారం ఇప్పుడు ఊపందుకుంది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే.
దీనిపై గతేడాది సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఏపీ బెవరేజ్ కార్పొరేషన్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డిని విచారించారు. ఆయన ఇచ్చిన 161 స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే నచ్చిన కంపెనీలకు మద్యం ఆర్డర్లు ఇవ్వడంలో మిథున్‌రెడ్డి కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. దీంతో తనను ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు మద్యం కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైంది. సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు కసిరెడ్డి. విచారణ జరిపిన న్యాయస్థానం కసిరెడ్డి పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో కర్త కర్మ క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డే అంటూ ఒకప్పటి వైఎస్సార్సీపీ ఎంపి విజయసాయిరెడ్డి కూడా ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈకేసులో సీఐడీ వేగం పెంచుతుందనే అంచనాలు నెలకొన్నాయ్. గత ప్రభుత్వ హయాంలో భారీగా లిక్కర్ స్కామ్ జరిగిందని.. ఇది ఢిల్లీకంటే చాలా పెద్దదని టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు పార్లమెంట్‌లో ప్రకటించడం..తర్వాత హోంమంత్రి అమిత్‌షాని కలవడం కూడా గుర్తుండే ఉంటుంది. తన దగ్గరున్న ఆధారాలను కూడా ఆయన ఏపీ సీఎం చంద్రబాబుకి వివరించారు. ఈ పరిణామాలన్నీ కూడా సీఐడీ దూకుడుకు దోహదపడేలా ఉన్నాయి. ఇదిలా ఉంటే మరో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సైతం అరెస్ట్ భయంపట్టుకుదని ప్రచారం ఏపీ పాలిటిక్స్‌లో చక్కర్లు కొడుతోంది. నెల్లూరు క్వార్జ్ అక్రమ తరలింపు కేసులో విచాణకు రావాలని మూడు సార్లు పోలీసులు నోటీసులు ఇచ్చినా.. ఆయన విచారణకు రావడం లేదు. విచారణ మాట పక్కన పెడితే అసలు కాకాణి పోలీసులకు అందుబాటులోకి రావడం లేదు. సోషల్ మీడియాలో మాత్రం తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని పోస్టులు పెడుతున్నారు. మరోసారి కార్యకర్తలకు ఫోన్ చేసి తాను నెల్లూరులోనే ఉన్నట్లు చెబుతున్నారట. ఇలా కాకాణి ఎక్కడ ఉన్నారో క్లారిటీ ఇవ్వకుండా పోలీసులతో దోబూచులాడుతున్నారని పొలిటికల్ సర్కిళ్లలో వినిపిస్తున్న టాక్. ఏది ఏమైనా కొందరు వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టుల చుట్టు తిరుగుతున్నారు. మరికొందరు నేతలు మాత్రం విచారణకు పిలిచినా రాకుండా తిరుగుతున్నారు. భవిష్యత్‌లో ఏపీలో ఇంకెన్ని పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ఉత్కంఠను క్రియేట్ చేస్తోంది

# రామయ్య ఆలయంలో వసంత పక్ష ఉత్సవాలు

**భద్రాద్రి కొత్తగూడెం: పెన్ పవర్:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సీతారామచంద్ర స్వామి వారు పక్ష ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి.. ఉగాది నుండి వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవములు జరుగుతున్నాయి. ఈ ఉత్సవములు మొదటిగా ఉగాది నుండి నవమి వరకు మనకు వసంత నవరాత్రులు అని , రెండోది . సప్తమి నుండి పూర్ణిమ వరకు నవాహ్నిక బ్రహ్మోత్సవాలు అని ఈ రెండు కలిపి ఈ వసంత పక్ష ఉత్సవాలుగా ఈ భద్రాచల క్షేత్రంలో చేయడం అనేది సంప్రదాయం ...
బ్రహ్మోత్సవాలలో బాగంగా గరుడ పట ఆవిష్కరణ,, అగ్నిమధానం, హోమాలు నిర్వహిస్తున్నారు. ధ్వజారోహణ జరిగి ఆ గరుత్మంతుడికి నైవేద్యం పెట్టి ఆ ప్రసాదం సంతానం లేని వారికి ఇస్తే గర్భదోషాలు పోతాయి అని నమ్మకం.
కళ్యాణ క్రతువులో భాగంగా శనివారం సాయింత్రం ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించి ఆదివారం ఉదయం సీతారామచంద్ర. స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తారు. .

# దిల్లీ హ్యాట్రిక్ విజయం.. చెన్నై హ్యాట్రిక్ ఓటమి



**హైదరాబాద్ పెన్ పవర్:**చెన్నై: ఐపీఎల్-18 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ హ్యాట్రిక్ ఓటమి చవిచూసింది. చెపాక్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో చెన్నైపై దిల్లీ క్యాపిటల్స్ 25 పరుగుల తేడాతో విజయం సాధించింది. 184 పరుగుల లక్ష్యఛేదనలో సీఎస్కే 158/5 స్కోరుకే పరిమితమైంది. విజయ్ శంకర్ (69లిబీ 54 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) ఒక్కడే పోరాడాడు. రచిన్ రవీంద్ర (3), దేవాన్ కాన్వే (13), రుతురాజ్ గైక్వాడ్ (5), శివమ్ దూబె (18), రవీంద్ర జడేజా (2) పరుగులు చేశారు. ఎంఎస్ ధోనీ (30బీ 26 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) నాటౌట్‌గా నిలిచాడు. దిల్లీ బౌలర్లలో విప్రాజ్ నిగమ్ 2, మిచెల్ స్టార్క్, ముకేశ్ కుమార్, కుల్‌దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు. దిల్లీకి ఇది వరుసగా మూడో విజయం కాగా.. చెన్నైకి హ్యాట్రిక్ ఓటమి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన దిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ (77బీ 51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ శతకంతో అదరగొట్టాడు. అభిషేక్ పోరెల్ (33బీ 20 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. అక్షర్ పటేల్ (21బీ 14 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), సమీర్ రిజ్వీ (20బీ 15 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. చివర్లో ట్రిస్టన్ స్టబ్స్ (22లిబీ 11 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. సీఎస్కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2, రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్, మతీశా పతిరన చెరో వికెట్ తీశారు.

# డుప్లెసిస్ స్థానంలో సమీర్ రిజ్వీ.. సఫారీ పవర్ హిట్టర్‌పై నమ్మకం లేదా..?





**హైదరాబాద్ పెన్ పవర్:** చెపాక్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య శనివారం (ఏప్రిల్ 5) మ్యాచ్ ప్రాంభమైంది. ఈ హై వోల్టేజ్ సమరంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒక మార్పుతో బరిలోకి దిగుతుంది. ఓపెనర్ డుప్లెసిస్ స్థానంలో సమీర్ రిజ్వీ ప్లేయింగ్ 11 లోకి వచ్చాడు. ఇక్కడ ఆసక్తికర విషయం ఏమిటంటే ఒక ఫారెన్ ప్లేయర్ స్థానంలో సమీర్ రావడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. వాస్తవానికి ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో సౌతాఫ్రికా పవర్ హిట్టర్ డోనోవన్ ఫెర్రీరా ఉన్నాడు. అంతర్జాతీయ టీ20 మ్యాచ్ లు ఆడడంతో పాటు.. ప్రపంచ టీ20 లీగ్ లు ఆడిన అనుభవం ఉంది. ఢిల్లీ సమీర్ రిజ్వికి అవకాశం ఇవ్వడంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే అతను కూడా మెరుపులు మెరిపించగలడు. పైగా ఇండియా ప్లేయర్ కు అవకాశమిస్తే భవిష్యత్తుకు భరోసా ఉంటుంది. సమీర్ రిజ్వీ ఇప్పటివరకు 10 ఐపీఎల్ మ్యాచ్ ల్లో 115 స్ట్రైక్ రేట్ తో 60 పరుగులు మాత్రమే చేశాడు. గత సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడి ఘోరంగా విఫలమయ్యాడు. 2025 మెగా ఆక్షన్ లో ఈ యువ బ్యాటర్ ను రూ. 95 లక్షలకు ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది. ఈ మ్యాచ్ లో రిజ్వీ ఎంతవరకు ప్రభావం చూపిస్తాడో చూడాలి. ఈ మ్యాచ్ విషయానికి వస్తే టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ మొదట బ్యాటింగ్ చేస్తుంది. ప్రస్తుతం 13 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. రాహుల్ (49), రిజ్వీ(7) క్రీజ్ లో ఉన్నారు. అభిషేక్ పోరెల్ (33), అక్షర్ పటేల్ (21) పర్వాలేదనిపించగా.. జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ డకౌటయ్యాడు. చెన్నై బౌలర్లలో జడేజా, నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్ తలో వికెట్ పడగొట్టారు.

# నెక్స్ట్ మ్యాచ్ కు కూడా రోహిత్ శర్మ డౌటే?



- ఐపీఎల్ లో పేలవ ప్రదర్శనతో నిరాశ పరుస్తున్న రోహిత్
- గాయం కారణంగా నిన్నటి మ్యాచ్ కు దూరం
- కొన్ని రోజులు విశ్రాంతిని ఇవ్వాలని నిర్ణయించామన్న హెడ్ కోచ్ జయవర్దనే

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ లో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ తన పేలవ ప్రదర్శనతో అందరినీ తీవ్ర నిరాశకు గురి చేస్తున్నాడు. ఆడిన మూడు మ్యాచ్ లలో 0, 8, 13 పరుగులు మాత్రమే చేశాడు. మొన్న లక్నోతో జరిగిన మ్యాచ్ లో రోహిత్ ఆడలేదు. టాస్ సమయంలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ... గాయం కారణంగా రోహిత్ ఆడటం లేదని ప్రకటించాడు. మొన్నటి మ్యాచ్ కు ముందు ఒక వీడియో వైరల్ అయింది. ప్రాక్టీస్ సమయంలో రోహిత్ మోకాలిపై బంతి తగిలినట్టు వీడియోలో కనిపించింది. మ్యాచ్ తర్వాత ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ జయవర్దనే మాట్లాడుతూ... రోహిత్ కు మోకాలి దగ్గర గాయమయిందని చెప్పారు. రోహిత్ కు కొన్ని రోజులు విశ్రాంతిని ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు.వరుసగా విఫలమవుతున్న రోహిత్ ను మూడో మ్యాచ్ లో ఇంపాక్ట్ ప్లేయర్ గా తీసుకొచ్చారు. నాలుగో మ్యాచ్ లో పక్కన పెట్టేశారనే ప్రచారం కూడా జరుగుతోంది. రోహిత్ కు కొన్ని రోజులు విశ్రాంతిని ఇస్తామని జయవర్దనే చెప్పడంతో... తదుపరి మ్యాచ్ లో కూడా రోహిత్ ఆడటం అనుమానంగానే కనిపిస్తోంది.



# నేచురల్ స్టార్ కి భన్సాలీ ఆఫరా?



స్రవంతి చొక్కరపు సొగసైన నీలం మరియు పసుపు గౌను



రలతో పాయల్ ప్రేమ వ్యవహారం

నేచురల్ స్టార్ నానికి భన్సాలీ ఛాన్స్ ఇచ్చాడా? నాని సైతం ఆఫర్ పట్ల పాజిటివ్ గా ఉన్నాడా? అంటే అవుననే ప్రచారం బాలీవుడ్ మీడియాలో మొదలైంది. వివరాల్లోకి వెళ్తే ప్రస్తుతం రణబీర్ కపూర్ హీరోగా సంజయ్ లీలా భన్సాలీ %-%లవ్ అండ్ వార్%-% చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా అలియాభట్ నటిస్తోంది. పెళ్లైన తర్వాత ఇద్దరు కలిసి నటిస్తోన్న మరో క్లాసిక్ లవ్ స్టోరీ ఇది.

బన్సాలీ మరోసారి అద్భుతమైన ప్రేమ కథనే వెండి తెరపై ఆవిష్కరిస్తున్నాడనే ప్రచారం పీక్స్ లో జరుగుతోంది. ప్రేమికుల హృదయాల్ని పిండేసే సన్నివేశాలు ఎన్నో ఉండబోతున్నాయని...కొన్ని సన్నివేశాలు వాస్తవ జీవితంలో చోటు చేసుకున్న వాటినే తీసుకుంటున్నట్లు కూడా ప్రచారంలో ఉంది. తాజాగా ఇదే సినిమాలో నేచురల్ స్టార్ నానిని కూడా భాగం చేయాలని బన్సాలీ ప్లాన్ చేస్తున్నాడు.ఓ కీలక పాత్ర కోసం రంగంలోకి దింపాలని ట్రై చేస్తున్నాడుట. సినిమాలో నానికి హీరోయిన్ కూడా ఉంటుం దిట. కథలో భాగంగా ఇద్దరూ భార్య భర్తల పాత్రలు పోషిస్తున్నారుట. ఈ జోడికి కూడా ఫ్లాష్ బ్యాక్ లో ఓ స్ట్రాంగ్ లవ్ స్టోరీ ఉంటుందట. ఈ పాత్రలకు బాలీవుడ్ హీరో, హీరోయిన్లు కంటే సౌత్ వాళ్లు అయితే పక్కాగా అడెప్ట్ చేసుకుంటారనే ఆలోచనలో భాగంగా నాని పేరు తెరపైకి వచ్చింది. అలాగే హీరోయిన్ గా కూడా సౌత్ భామనే తీసుకోవాలనుకుంటున్నారుట.తొలుత ఈ పాత్ర కోసం బన్నాలీ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని అనుకున్నాడుట. కానీ బన్నీ పాన్ ఇండియా మాస్ క్రేజ్ నేపథ్యంలో ఆయన ఒప్పుకుంటాడా? లేదా? అన్న సందిగ్ధంలో భాగంగా నానినే అప్రోచ్ అవుతున్నట్లు తెలిసింది. మరి నాని ఈ ఛాన్స్ తీసుకుంటాడా? లేదా? అన్నది చూడాలి.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com